www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 366 |శుక్రవారం | 14 జూన్ 2024



విండీస్ హ్యాట్రిక్ విజయం 8 లో..



## జీ7 దేశాల సదస్సులో పాల్గొననున్న మోడీ

### ప్రధాని ఇటలీ పయనం

**న్యూఢిల్లీ, జూన్ 13 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటలీకి పయనమయ్యారు. ప్రధాని జార్జియా మెలోనీ ఆహ్వానం మేరకు ఆ దేశంలో ప్రారంభమైన జీ7 దేశాల వార్షిక సదస్సులో ఆయన పాల్గొననున్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చేపడుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. దీనిపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. జీ7 చర్చల్లో భాగంగా కృత్రిమ మేధ, ఇంధనం, ఆఫ్రికా, మధ్యధరా, గ్లోబల్ సౌత్ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనే ఇతర నేతలతో

మిగతా 2 లో

# పాఠ్యపుస్తకాల వాపస్ దారుణం

## ముందుమాటలో కేసీఆర్ పేరు ఉంటే తప్పేంటి

### డబ్బులు వృథా చేయడం తప్ప మరోటి కాదు

### ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డ మాజీ మంత్రి సబిత, దేశపతి



**హైదరాబాద్, ప్రజానావ :** తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరుంటే తప్పేంటని మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్క రాష్ట్రంలో జగన్ బొమ్మలతో కూడిన కిట్లను పిల్లలకు యధావిధిగా పంపిణీ చేయాలని, ప్రజాధనం వృధా చేయొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సీఎం చంద్రబాబు హుందాగా వ్యవహరించారు. ఆయనను చూసి నేర్చుకోవాలని రేవంత్‌కు సబిత చురకలంటించారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉండడంతో ఆ పుస్తకాలను తిరిగి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై సబిత స్పందించారు.

మిగతా 2 లో



## సీతారామ ప్రాజెక్ట్ పేరు మారుస్తాం

### రాజీవ్ కెనాల్‌గా నామకరణం చేస్తాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**భద్రాద్రి కొత్తగూడెం, ప్రజానావ :** గత ప్రభుత్వం రూ. 9వేల కోట్లు ఖర్చు పెట్టినా కూడా ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పూసగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్‌ను తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో రివ్యూ విరీటింగ్..పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. 6 నెలల్లో చాలా ప్రాజెక్టులు సందర్శించానని.. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు చాలా అన్యాయం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రాజెక్ట్ పూర్తి అయ్యాక సీతారామ ప్రాజెక్ట్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా పేరు పెడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం రూ. 2654 కోట్లతో అయ్యే ప్రాజెక్టును రూ. 20,000 కోట్లు పెంచి ప్రజాధనాన్ని మాజీ సీఎం కేసీఆర్ దుర్వినియోగం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. గత ప్రభుత్వం రూ. 8000 కోట్లు ఖర్చుపెట్టి కూడా ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారం వచ్చిన వెంటనే రివ్యూ చేసి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయటానికి

మిగతా 2 లో



## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ప్రమాణం

**హైదరాబాద్, ప్రజానావ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ ఛాంబర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు ఏ పదవి చేయలేదని తనను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించిన అందరికి దన్యవాదాలని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన గ్రాడ్యుయేట్లందరికి ధన్యవాదాలని బాధ్యత గలిగిన వ్యక్తిగా ఉంటానని చెప్పారు.



## దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

3 లో..

స్వయం సమృద్ధి సాధించేలా కృషి

బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

3 లో..

హరీశ్ రావుకు నోటీసులు ఇచ్చే ప్రతిపాదన



## రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

- ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సమీక్ష
- ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా

3 లో..



## బక్రీద్ రోజు గోవధ నిషేధం

అధికారులను ఆదేశించిన హైకోర్టు

2 లో..



## నీట్ కుంభకోణంపై సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు

2 లో..

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్



## కొడంగల్‌కు మహర్దశ

గురుకులాలకు రూ.73.45 కోట్లు మంజూరు

2 లో..

## తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన

- తిరుమలను ఐదేళ్లలో భ్రష్టు పట్టించారు
- ఏపీని నంబర్‌వన్‌గా తీర్చి దిద్దుతా
- తెలుగు రాష్ట్రాలకు పెద్దన్నగా ఉంటా
- ఇరు రాష్ట్రాల అభివృద్ధికి సహకరిస్తా
- సంపదను సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యం
- శ్రీవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్న సీఎం చంద్రబాబు

7 లో..





## కేసీఆర్‌పై ఈడీ కేసు నమోదు

- ఎంపీ రఘునందన్ సంచలన వ్యాఖ్యలు

3 లో..



# సీతారామ ప్రాజెక్ట్ పేరు మారుస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఆగస్ట్ 15 వ తేదీలోగా ? ప్రాజెక్ట్ పూర్తి చేసే విధం గా కార్యచరణ రూపొందిస్తామని భట్టి విక్ర మార్క అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు పేరు విరీద విచ్చల విడిగా డబ్బు లు ఖర్చుపెట్టి ఒక్క ప్రాంతంలో కూడా నీరు ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కానీ ఈ ప్రభుత్వం పెండిరగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని హావిరీ ఇచ్చారు. ఆగస్ట్ 15 వ తేదీ నాటికి నల్గొండ, వైరా ప్రాంతాలకు లక్ష ఇరవై వేల ఎకరాలకు నీరు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రోత్సహిస్తాం

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ఖమ్మం, ప్రజానావ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యాహక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏపీలో విలీనమైన ఐదు టీవిస్ గ్రామాల భవిత వ్యంపై వైఖరి చెప్పాలని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ కోరింది. మారుతున్న కాలానికి అనుగుణం గా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఎన్ఎస్ కెనాల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొని విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 10వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. 2000 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. విద్యార్థినుల యూనిఫాంలను మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేయగా, మహిళలకు కటింగ్, బటన్ హోల్ మిషన్లను ఆపరేట్ చేయడంలో శిక్షణ ఇచ్చారు.

# కొండగల్‌కు మహర్దశ

### గురుకులాలకు రూ.73.45 కోట్లు మంజూరు

**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో బీసీ గురుకుల విద్యా సంస్థల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.73.45 కోట్లు మంజూరు చేసింది. కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్లు, బీసీ గురుకుల పాఠశాల కోసం రూ.23.45 కోట్లు, బొమ్మరసిపేట మండలం బురాన్‌పేటలో బీసీ బాలికల గురుకుల పాఠశాల, కాలేజీ నిర్మాణానికి మరో రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# 50శాతం ఫీజు రాయితీ కోరిన జర్నలిస్టులు

**ఆదిలాబాద్, ప్రజానావ :** ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే జర్నలిస్టు విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని జర్నలిస్టు జేఏసీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు డీఈవో ప్రణీతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయమై డీఈవో సానుకూలంగా స్పందించారు. ప్రైవేటు విద్యాసంస్థలకు తగిన ఆదేశాలు ఇస్తామని భరోసా ఇచ్చారు. డీఈవోను కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్ నూకల దేవేందర్ యాదవ్, కో కన్వీనర్ బీర్కావర్ వెంకటేష్, సభ్యులు సురేష్, దేవిదాస్, సుధాకర్, దత్తాత్రి, రాము తదితరులు ఉన్నారు.

# రాజ్యసభ రేసులో అజిత్ పవార్ భార్య సునేత్ర

### నామినేషన్ దాఖలు చేసిన ఎన్సీపి నేత

**న్యూఢిల్లీ, ప్రజానావ :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ గురువారం రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బారామతి లోక్‌సభ స్థానం నుంచి సునేత్ర పవార్ బరిలో దిగారు. అయితే ఎన్సీపీ అభ్యర్థి, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సులే చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో సునేత్ర.. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. జూన్ 25వ తేదీన రాజ్యసభ ఉప ఎన్నిక జరగనుంది. అయితే ఈ రాజ్యసభ సీటును పలువురు ఆశించారని... అందులో తాను కూడా ఉన్నానని ఈ సందర్భంగా మహారాష్ట్ర మంత్రి చగన్ భుజ్‌బల్ వెల్లడించారు. కాని సునేత్ర పవార్‌ను ఈ ఉప ఎన్నికలో బరిలో నిలపాలని పార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని తెలిపారు. మరోవైపు సునేత్ర పవార్‌ను రాజ్యసభకు పంపి.. మోదీ కేబినెట్‌లో ఆమెకు మంత్రి పదవి కేటాయించాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పుణెళి శాఖ ఇటీవల తీర్మానం చేసింది. ఆ తీర్మానానికి సంబంధించిన లేఖను ఎన్సీపీ అధ్యక్షుడు, సునేత్రి పవార్ భర్త అజిత్ పవార్‌కు పంపారు. మోదీ కేబినెట్‌లో సునేత్ర పవార్‌కు సహాయ మంత్రి కేటాయిస్తే.. పార్టీకి మరింత బలోపేతమవుతుందని పుణెళి శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. ఇంకోవైపు ప్రధాని మోదీ తన కేబినెట్‌లోకి అజిత్ పవార్‌కు సహాయ మంత్రి పదవి కేటాయించాలని నిర్ణయించారు. కానీ ఈ నిర్ణయాన్ని ఆయన సున్నితంగా తిరస్కరించారు. తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహారాష్ట్రంలో బీజేపీతో కలిసి ఎన్సీపీ బరిలో నిలిచింది. అందులోభాగంగా నాలుగు స్థానాల్లో ఎన్సీపీ పోటీ చేసింది. అయితే ఒక్క స్థానంలోనే మాత్రమే ఆ పార్టీ అభ్యర్థి గెలుపొందారు. నేపథ్యంలో ఆ పార్టీకి సహాయ మంత్రి పదవి కేటాయించాలని బీజేపీ నిర్ణయించింది. కానీ గత మోదీ ప్రభుత్వంలో ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ కేబినెట్ మంత్రిగా పని చేశారు. అటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతం సహాయ మంత్రి పదవి తీసుకునేందుకు అజిత్ పవార్ పార్టీ నిరాకరించింది. గతేడాది జులైలో ఎన్సీపీ చీలిపోయింది. దీంతో అజిత్ పవార్‌తో పాటు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఏకనాథ్ శిండే ప్రభుత్వంలో చేరారు. దీంతో పార్టీ పేరు, గుర్తు అజిత్ పవార్ వర్గానికి దాఖలు పడ్డాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్ వర్గం..తన పార్టీకి ఎన్సీపీ (ఎస్పీ)గా కొత్త పేరు పెట్టుకున్న విషయం విధితమే.

# పాఠ్యపుస్తకాల వాపస్ దారుణం

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ ఫొటో, కేసీఆర్ గుర్తు తొలగించాలనే ఆలోచనను పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు సబిత సూచించారు. ఆరు నెలల్కెనా ఈ ప్రభుత్వం పాలనపై దృష్టి సారించలేదు అనడానికి ఈ వ్యవహారమే ప్రత్యేక నిదర్శనం. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి కాగానే జయలలిత ఫొటోతో ఉన్న బుక్స్, బ్యాగ్స్‌ను యధావిధిగా విద్యార్థులకు ఇచ్చి తమ హుందాతనాన్ని చాటుకున్నారు. పక్క రాష్ట్రం సీఎం చంద్రబాబు.. జగన్ బొమ్మతో గల కిట్లను పంపిణీ చేయాలని, ప్రజా ధనం వృధా చేయకం డని ఆదేశించి ఎంతో హుందాగా వ్యవహరించారు. మరి విరీ హుందాతనం ఎక్కడికి పోయిందని రేవంత్‌ను నిలదీ శారు. విద్యార్థులకు ఇచ్చిన బుక్స్‌లో కేసీఆర్ పేరు ఉందని, బుక్స్ వెనక్కి తెప్పించడం, ఆ పేజీలను చింపేయ డం, ఆ పేజీలపై మరో పేజీ అతికించడం సమంజస మా..? ఈ అనాలోచిత చర్యల వల్ల ప్రజాధనం వృధా కాదా..? చింపేసిన పేజీల వెనుకాల వందేమాతరం, జనగణమన గేయాలు, ప్రతిజ్ఞలు ఉన్న పట్టింపు లేదా..? కేసీఆర్ విరీద కోపంతో జాతీయ గీతాన్ని కూడా అవమానిస్తారా..? ఈ ప్రభుత్వానికి ఇది తగునా..? అని సబిత ప్రశ్నించారు. తాము పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఆలస్యంగా అందించే సంస్కృతికి ముగింపు పలికి, ఆరు నెలల ముందు నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లి వాటిని విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశామని సబిత గుర్తు చేశారు. తాము ఏటా 23 లక్షల మంది విద్యా ర్థులకు రూ.108 కోట్లు వెచ్చించి రెండు జతల యూని ఫామ్స్, రూ.200 కోట్లు వెచ్చించి 1.90కోట్ల ఉచిత పుస్త కాలను ముద్రించి సకాలంలో అందించామన్నారు. ఇక రాష్ట్రంలో తొలిసారిగా ఏ ప్రభుత్వం చేయని విధంగా



రూ. 34.70 కోట్లతో 11.27 లక్షల మందికి వర్క్ బుక్స్, రూ. 56.24 కోట్లతో 12.30 కోట్ల ఉచిత నోట్ బుక్స్ పంపిణీకి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. విద్యార్థులం దరికీ తాము జూన్ 12వ తేదీనే యూనిఫామ్స్, పుస్తకాలు అందజేశాం. ఈ ఏడాది బుక్స్‌తో పాటు బ్యాగ్స్ ఇవ్వమని కేసీఆర్ ఆదేశంతో విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా హుందాగా ప్రవర్తించండి. పాలన విరీద దృష్టి పెట్టమని ఈ ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను అని సబిత పేర్కొన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ సర్కార్ సంకుచిత రాజకీయాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు అన్ని తెలుగు పుస్తకాల్లోని ముందు మాటలో కేసీఆర్ పేరుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేక పోతుందన్నారు. ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసిన 2 కోట్ల పుస్తకాలను మళ్లీ వెనక్కి తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై దేశపతి శ్రీనివాస్ స్పందించారు. 2014లో కొత్త పుస్తకాలు రూపొందించలేదు.. పాత పుస్తకాలనే కొనసాగించాం. ఒక్క సంవత్సరం పాటు అవే పుస్తకాలను విద్యార్థులు చదువుకున్నారు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఉన్న సిలబస్‌నే చదువుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఎడిటర్లు, సీఎం, విద్యాశాఖ మంత్రి పేర్లు యధావిధిగా ఉన్నాయి. ముందుమాటలో కేసీఆర్ పేరు ఉందని కాంగ్రె స్ ప్రభుత్వం ఓర్వలేకపోతోంది. దాదాపు 2 కోట్లకు పైగా పుస్తకాలు వాపస్ తెప్పించినట్లు వార్తలు వినిపిస్తున్నాయని దేశపతి పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ముందుమాట కోసం కొత్త పుస్తకాలను ముద్రించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప ఒరిగేదేవిరీ లేదు. అనవసరపు నిర్ణయాల తో ప్రజా ధనం దుర్వినియోగం చేయొద్దు. ఇప్పుడున్న పుస్తకాలు మార్చే అవకాశం లేదు. మార్చాలంటే కొత్త కమిటీ ఏర్పాటు చేయాలి. ఇప్పటికిప్పుడు కొత్త కమిటీ ఏర్పాటు చేయడానికి సమయం లేదు. వచ్చే ఏడాది పుస్తకాలు మార్చుకోవచ్చు.. అప్పుడు విరీ పేర్లు పెట్టుకోవ చ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొంచపు బుద్ధి ఉంది. విగ్రహాలు మార్చుడు, గుర్తులు మార్చుడు అనే ధోరణిలో ఉన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం సంకుచిత దృక్పథం వల్ల ప్రజా ధనం వృధా అవుతోంది. రేవంత్ రెడ్డి మాకు భేషజాలు లేవని అంటాడు మరి ఆయన చేసేది ఏంటి..? ప్రజాపాలన అంటూనే ప్రతి చిన్న విషయాల్లో కూడా సంకుచిత బుద్ధిని ప్రదర్శిస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు.

# నాంపల్లి పరిధిలో దారుణ ఘటన

### తాగిన మైకంలో కారుతో ఢీ.. వ్యక్తి మృతి

**హైదరాబాద్, ప్రజానావ :** నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో తాగిన మైకంతో నలుగురు యువకులు మితిమీరిన వేగంతో కారు నడుపుతూ ఒకరి మరణానికి కారణమయ్యారు. ఈ ఘటనలో మరొకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. నాంపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్ పల్లిలోని ఒక హాస్టల్ లో నాగర్ కర్నూల్ కు చెందిన నలుగురు బ్యాచిలర్ యువకులు ఉంటున్నారు. వారిలో ఒక యువకుడి పుట్టినరోజు సందర్భంగా ఫుల్ గా మద్యం సేవించి కాల్ సెంటర్ కు చెందిన కారులో చార్మినార్ కు వెళ్లారు. అక్కడే అతడి పుట్టిన రోజు సెలబ్రేషన్స్ నిర్వహించారు. నంతరం మితిమీరిన వేగంతో వాహనం నడిపిస్తూ. ఒక ఆటో ను బలంగా ఢీకొట్టారు. దీంతో ఆటో ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. మద్యం మత్తులో ఉన్న ఆ యువకులు కారును ఆపకుండా వేగంగా పారిపోయేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న నెరేడ్ మెట్ కు చెందిన అజయ్ అనే యువకుడు ఆ కారు ను ఆపే ప్రయత్నం చేశాడు. కానీ వారు కారును ఆపకుండా ఆ యువకుడిని ఢీకొట్టి... అతని పై నుండి వాహనాన్ని పోనిచ్చారు. దీంతో కారు కింది పడి అజయ్ తీవ్ర రక్త స్రావంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మద్యం మత్తులో ఒకరి మృతికి ప్రత్యక్షంగా కారణమై, ఆటో డ్రైవర్ ప్రాణాపాయ స్థితికి కారణమైన నలుగురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారిలో ఇద్దరిని అరెస్ట్ చేయగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ప్రస్తుతం వారికోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా దారుణాలు ఎక్కువయ్యాయి. ఫుల్ గా తాగి వాహనాలతో రోడ్ల మీదకు వచ్చి సామాన్యుల ప్రాణాలు తీస్తున్నారు. పుణె పోర్షే కారు కేసు దేశ వ్యాప్తంగా ఎంతటి సంచలనంగా మారిందో తెలిసిందే. ఓ మైనర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఇద్దరు ఐటీ ఉద్యోగులు మృతి చెందారు. పూణెళికు చెందిన ఓ రియల్టర్ కుమారుడు పోర్షే టైకాన్ కారును తాగి నడిపి రోడ్డు మీద బైక్ పై వెళ్తున్న ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులను ఢీకొట్టారు. కారు నడిపిన వ్యక్తి వయస్సు 17 సంవత్సరాలు. దురదృష్టవశాత్తు ఈ ఘటనలో ఇద్దరూ స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన 15 గంటల్లోనే అతడికి బెయిల్ మంజూరు అయింది. దీంతో తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. నిందితుడు మైనర్ కావడం, పెద్ద ఫ్యామిలీకి చెందిన వ్యక్తి కావడంతో అతడిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఏదీ ఏమైనా తాగి రోడ్ల మీద వాహనాలు నడిపే వారిని, మైనర్లకు వాహనాలను ఇచ్చే వారిని కఠినంగా శిక్షించాలన్న డిమాండ్ పెరుగుతోంది.

# జగన్నాథ ఆలయంలో తెరుచుకున్న నాలుగు ద్వారాలు

**పూరి, జూన్ 13 :** ఎన్నాళ్లుగానో మూసిన తలుపులు తెరుచు కున్నాయి. భక్తుల హృదయాలు పులకరించాయి. దేవదేవు డి దర్శనానికి నాలుగు ద్వారాలు తెరిచారు. ఇన్నాళ్లు ఒక్క ద్వారం గుండానే పూరీ జగన్నాథుడిని దర్శించుకున్న భక్తులు..ఇప్పుడు నాలుగు దిక్కుల నుంచి జగన్నాథుడి దర్శనం చేసుకోవచ్చు. నలు దిక్కుల వ్యాపించిన నారాయ ణుడిని, నాలుగు ద్వారాల నుంచి వచ్చి భక్తితో నమస్కరించుకోవచ్చు. ఒడిశాలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ.. తన ఎన్నికల హామీని నెరవేర్చు కుంది. తాజాగా గురువారం పూరీ జగన్నాథ స్వామి ఆలయంలోని నాలుగు ద్వారాల నుంచి భక్తులను



అనుమ తిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీజేపీ సర్కార్, ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. పూరీ జగన్నాథ ఆలయంలో 4 ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. కొవిడ్ టైమ్‌లో అప్పటి ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, వీటిలో మూడింటిని మూసివేశారు. వాటిని అప్పటినుంచి తెరవలేదు. మూతపడ్డ ప్రవేశ ద్వారాలు.. ఎన్నికల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఎట్టకేలకు ఈ ద్వారాలను బీజేపీ సర్కార్ ఓపెన్ చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒడిశా కొత్త ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి, ఆయన మంత్రి వర్గ సహచరులు పూరీ జగన్నాథుడిని దర్శించుకున్నారు. ఇక పూరీ జగన్నాథ ఆలయంలో అభివృద్ధి పనుల కోసం 500 కోట్ల రూపాయలను బ్జడెట్‌లో కేటాయించనుంది ఒడిశా నయా సర్కార్.పూరీలోని జగన్నాథుడి ఆలయానికి నాలుగు దిక్కుల్లో నాలుగు ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. తూర్పు దిక్కున ఉండే ద్వారాన్ని? సింహ ద్వారం అంటారు. దీనికి రెండు వైపులా సింహాల విగ్రహాలు ఉంటాయి. ఆలయంలో ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన ప్రధాన ద్వారం కూడా ఇదే. ఇది గ్రాండ్ రోడ్డుకు ఎదురుగా ఉంటుంది. సింహాన్ని మోక్షానికి ప్రతీకగా చెబుతారు. ఈ ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించేవారికి మోక్ష ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. ఇదే ద్వారంలో కాశీ విశ్వనాథుడు, గౌడీయ నరసింహ, భాగ్య హనుమాన్ దేవతల విగ్రహాలు కూడా ఇక్కడే కొలువు దీరి ఉంటాయి. ఇక పశ్చిమంలో ఉండే ద్వారాన్ని వ్యాఘ్ర ద్వారం అంటారు. వ్యాఘ్రం అంటే పెద్దపులి. ఈ ద్వారానికి రెండు వైపులా పులుల ప్రతిమలు ఉంటాయి. పులిని ధర్మానికి ప్రతీకగా చెబుతారు. ఇక ఉత్తర భాగంలో నుంచి ఆలయంలోకి ప్రవేశించే ద్వారాన్ని .హస్తి ద్వారం అంటారు. దీనికి ఇరువైపులా ఏనుగు విగ్రహాలు కొలువుదీరి ఉంటాయి. ఇక ఆలయానికి దక్షిణ భాగంలో ఉండే ద్వారాన్ని, అశ్వ ద్వారం అంటారు. ఈ ద్వారానికి రెండువైపులా గుర్రాల ప్రతిమలు ఉంటాయి. గుర్రాలను కోరికలకు చిహ్నాలుగా చెబుతారు. ఈ ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించేవాళ్లు కోరికలను వీడాలని చెబుతారు. ఈ నాలుగు ద్వారాలు ధర్మానికి, జ్ఞానానికి, వైరాగ్యానికి, ఐశ్వర్యానికి ప్రతీకలు అని పండితులు చెబుతుంటారు.

# జీ7 దేశాల సదస్సులో పాల్గొననున్న మోడీ

### ప్రధాని ఇటలీ పయనం

(మొదటిపేజీ తరువాయి)

భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా ప్రాంతంలోని ఓ లగ్జరీ రిసార్ట్‌లో జీ7 దేశాల సదస్సు (జూన్ 13-15) ప్రారంభమైంది. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు జో బైడెన్, ఇమాన్యుయేల్ మెక్రాన్, జపాన్, కెనడా, బ్రిటన్ ప్రధానులు ఫుమియో కిషిదా, జస్టిన్ ట్రూడో, రిషి సునాక్, జర్మనీ ఛాన్స్‌లర్ ఓలాఫ్ షోల్జ్ తదితర నేతలు ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు. జార్జియా మెలోనీ వారికి స్వాగతం పలికారు. ఇదిలాఉండగా.. గతేడాది జపాన్‌లోని హిరోషిమా వేదికగా జరిగిన జీ7 దేశాల సదస్సుకు మోదీ హాజరైన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఇతర ప్రపంచ నేతలతో చర్చలు జరిపారు.

# నీట్ కుంభకోణపై సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు

### కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్

**న్యూఢిల్లీ, ప్రజానావ :** నీట్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కాంగ్రెస్ గురువారం మరోసారి డిమాండ్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) డైరెక్టర్ జనరల్‌ని తొలగించాలని పునరుద్ఘాటించింది. ఈ అంశంపై దేశ ప్రజల్లో ఉన్న ఆగ్రహం పార్లమెంటులో కూడా ప్రతిధ్వనిస్తుందని కాంగ్రెస్ హెచ్చరించింది. నీట్ పరీక్ష వివాదంపై విచారణ చేపట్టాలన్న దేశవ్యాప్త డిమాండ్‌పై మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధ్యతా రాహిత్యం మరియు అవివేకమని మండిపడిరది. గ్రేస్ మార్కులు ఒక్కటే సమస్య కాదని, నీట్ పరీక్షల్లో రిగ్గింగ్ జరిగిందని, ప్రశ్నాపత్రం లీకైందని, అవినీతి జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ చర్యల కారణంగా 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిరదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం రిగ్గింగ్, పేపర్ లీక్‌లతో కోట్లాది మంది యువకుల భవిష్యత్తును నాశనం చేసిందని మండిపడ్డారు. ఎగ్జామ్ సెంటర్, కోచింగ్ సెంటర్‌ల మధ్య సంబంధం ఏర్పడిరదని, దీంతో నగదు చెల్లించు, ప్రశ్నాపత్రం తీసుకో అనే గేమ్ ఆడుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం తన చర్యల పరిణామాలను ఎన్‌టిఎ భుజాలపై పడేసి, బాధ్యతల నుండి తప్పించుకోలేదని అన్నారు. నీట్ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరపాలని ఉద్ఘాటించారు. ఒకవేళ సిబిఐ విచారణకు మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేకపోతే , సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయమైన విచారణ జరిపించాలన్న కాంగ్రెస్ డిమాండ్‌కు కట్టుబడి ఉండాలని ఖర్గే పునరుద్ఘాటించారు.

# బక్రీద్ రోజు గోవధ నిషేధం

### అధికారులను ఆదేశించిన హైకోర్టు

**హైదరాబాద్, ప్రజానావ :** బక్రీద్ పండగ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు గోవులను తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. జంతు వధ చట్టం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు హైకోర్టుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది తెలిపారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 150చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే గోవుల తరలింపుపై 60 కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు న్యాయవాది తెలిపారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

# రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

- ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సమీక్ష
- ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా

**హైదరాబాద్, ప్రజానావ :** సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా చేపట్టారు. సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమిషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాల యాలు, బస్ స్టాండ్‌లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే,'అన్న' క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.





# కాళేశ్వరంపై విచారణ వేగవంతం

## హరీష్‌రావుకు నోటీసులు ఇచ్చే ప్రతిపాదన

**హైదరాబాద్, ప్రజానావ :** కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బ్యారేజీల నిర్మాణంపై విచారణ ఊపందుకుంది. ఏజెన్సీలను అఫిడవిట్ ఫైల్ చేయమని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ స్పష్టం చేశారు. ఆ అఫిడవిట్లపై విచారణ కొనసాగుతోందని వివరించారు. టెక్నికల్ అంశాలు సిద్దమైన తర్వాత ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత భారీ నీటిపారుదల శాఖా మంత్రి, ముఖ్యమంత్రిని విచారణకు పిలుస్తామని వెల్లడించారు. జూలై రెండో వారం లేదంటే ఆ తర్వాత విచారణకు పిలుస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు త్వరలో నోటీసులు అందే అవకాశం ఉంది. ఆ తర్వాత కేసీఆర్‌కు ఇస్తారని తెలుస్తోంది. అంతకు ముందు కాళేశ్వరం కమిషన్‌ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజనీర్లు కలిశారు. మధ్యంతర నివేదిక రెండు వారాల్లో సమర్పించాలని నిపుణులకు కమిషన్ స్పష్టం చేసింది. పూర్తిస్థాయి నివేదిక వీలయినంత త్వరగా అందజేయాలని రెండు కమిటీల ఇంజనీర్లకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ చేయాలని నిపుణుల కమిటీలకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. త్వరలో మరోసారి ఫీల్డ్ విజిట్ చేస్తామని జస్టిస్ చంద్ర ఘోష్ వివరించారు. ఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేస్తామని కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్ర ఘోష్ స్పష్టం చేశారు. విజిలెన్స్ రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కమిషన్ ఇప్పటికే కోరింది. విజిలెన్స్ రిపోర్ట్ అందకపోవడంతో మరోసారి ప్రభుత్వానికి లేఖ రాయనుంది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపర అంశాల మీద కమిషన్ దృష్టిసారించే అవకాశం ఉంది.

## కాళేశ్వరం విచారణ కమిషన్ ముందుకు ఇంజనీర్లు

### హైడ్రాలజీ ఇంజనీరింగ్ కమిటీ నిపుణులు

**హైదరాబాద్, ప్రజానావ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగుబాటు, పియర్స్, గేట్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీలు సహా పలు సమస్యలపై విచారణ కొనసాగుతోంది. విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ కమిషన్ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లు కలిశారు. ఈ మేరకు రెండు వారాల లోపు మధ్యంతర నివేదిక, సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని రెండు కమిటీల ఇంజినీర్లను కమిషన్ ఆదేశించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ చేయాలని నిపుణుల కమిటీలకు ఆయన సూచించారు. జూన్ 14న మరి కొంతమంది అధికారులు, ఇతర వ్యక్తులు విచారణకు హాజరు కావాలని కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ ఆదేశించారు. త్వరలోనే ఆయన మరోసారి సడన్ ఫీల్డ్ విజిట్ చేయనున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణకు సిద్ధమవుతోంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరినీ బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేయనున్నారు. విజిలెన్స్ రిపోర్టు ఇవ్వాలంటూ కమిషన్ ప్రభుత్వాన్ని గతంలో ఆదేశించినప్పటికీ ఇంతవరకూ రిపోర్టు కమిషన్‌కు అందలేదు. దీంతో విజిలెన్స్ రిపోర్టు కోసం మరోసారి ప్రభుత్వం, విజిలెన్స్ శాఖకి లేఖ రాయనున్నట్లు తెలుస్తోంది. ఆర్థికపరమైన అంశాల మీద దృష్టి పెట్టనున్నట్లు సమాచారం.

# జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దభోల్



**న్యూఢిల్లీ, ప్రజానావ :** ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో నూతన సర్కారు కొలువు దీరింది. ఈ క్రమంలోనే దేశ భద్రత అంశానికి సంబంధించి కీలకమైన నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత సలహాదారుగా విశ్రాంత ఐపీఎస్ అధికారి అజిత్ దభోల్ ను మరోసారి నియమించింది. 'ఎన్ఎస్ఏ'గా ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. దీంతోపాటు విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రాను ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగిస్తూ.. అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. జూన్ 10 నుంచి మొదలుకొని ప్రధాని మోదీ పదవీ కాలం పూర్తయ్యేవరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు డోభాల్ ఎన్ఎస్ఏగా ఉంటారని సిబ్బంది వ్యవహారాలశాఖ పేర్కొంది. పదవీకాలంలో ఆయనకు క్యాబినెట్ మంత్రి హోదాను కేటాయిస్తారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే తొలిసారి అధికారంలో వచ్చిన సమయంలో 2014 మే 30న అజిత్ దభోల్ తొలిసారి ఎన్ఎస్ఏగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా పని చేశారు. ఉమ్మడి ఉత్తరప్రదేశ్‌లో 1945లో జన్మించారు. 1968 బ్యాచ్కేరళ కేడర్ ఐపీఎస్ అధికారిగా వృత్తిజీవితం మొదలుపెట్టి.. 2005లో ఐబీ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందారు. 2014లో మోదీ ప్రభుత్వంలో అయిదో జాతీయ భద్రత సలహాదారుగా నియమితులయ్యారు. 2016లో పీఓకేలో భారత్ జరిపిన లక్షిత దాడులు, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో కీలకంగా వ్యవహరించారు. డోక్లాం విషయంలో చైనాతో పరిస్థితులను చక్కబెట్టడంలో కృషి చేశారు.

# తెలంగాణలో పేదలందరికీ వైద్య పరీక్షలు

## కార్యాచరణకు సిద్దం అవుతున్న ప్రభుత్వం



**హైదరాబాద్, ప్రజానావ :** ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఇక పాలనపై సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇచ్చిన హామీల అమలు, కార్యక్రమాలపై దృష్టి పెడుతున్నారు. ఒక్కో కార్యక్ర మాన్ని పట్టాలకు ఎక్కించడం ద్వారా తెలంగాణలో ఆదర్శ పాలనకు తెరతీసే ప్రయత్నంలో ఉన్నారు. గత పదేళ్లో విధ్వంసం అయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేపట్టారు. విద్య,వైద్య రంగాలను ఆదర్శంగా తీర్చిదిద్దే సంకల్పంతో కార్యాచరణకు సిద్ధం అవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో పేదలందరికీ వైద్య పరీక్షలు నిర్వ హించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సిద్ధం అవుతోంది. పెరుగుతున్న జీవనశైలి వ్యాధులను అరికట్టేలా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ కోసం 10 మొబైల్ ల్యాబ్స్ సిద్ధం చేసినట్లు చెప్పారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం)లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టనుండగా.. కేంద్రం నుంచి 60 శాతం నిధులు సమకూరనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చనుంది. గ్రామీణ స్థాయి నుంచి ప్రజలకు ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా సకాలంలో చికిత్స అందించే వీలుంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అధ్యయనాల ప్రకారం తెలంగాణలో గత 20 ఏళ్లలో హృద్రోగాలు, క్యాన్సర్, మధుమేహం, బీపీ వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నట్లు తేలింది. దాదాపు 60 శాతం వ్యాధులు ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్స్ వల్లే వస్తున్నాయని అంచనా వేస్తున్నారు. అయితే, రొమ్ము క్యాన్సర్ వంటి తీవ్ర వ్యాధుల విషయంలో ఒక శాతంలోపే మహిళలు ముందస్తు పరీక్షలు చేయించుకుంటున్నారని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది వంద శాతం వరకూ ఉంటోంది. ప్రజలందరికీ ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆయా వ్యాధులను నిర్ధారించి సకాలంలో వైద్య చికిత్సలు అందించడానికి వీలు కలుగుతుందని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఊరూరా తిరుగుతూ 26 - 70 ఏళ్ల వయసున్న అందరికీ డిజిటల్ మయోగ్రామ్, పాప్‌స్మెర్, ఈసీజీ, ఈ2డీ ఏకో సహా ఇతర అన్ని బ్లడ్ టెస్టులు నిర్వహిస్తారు. దీనికి అనుగుణంగా ఏర్పాటు చేసిన మొబైల్ ల్యాబ్స్‌లో వైద్యులతో పాటు నర్సులు, ఇతర టెక్నీషియన్లు అందుబాటులో ఉంటారు. ప్రధానంగా మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార, నోటి క్యాన్సర్లు, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులకు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. పురుషుల్లో నోటి క్యాన్సర్‌తో పాటు షుగర్, బీపీ, గుండె వ్యాధులపై పరీక్షలు నిర్వహించి అవసరాన్ని బట్టి హైదరాబాద్ ఎంఎన్‌జే ప్రభుత్వ క్యాన్సర్ ఆస్పత్రికి తరలిస్తారు. అక్కడ బయాప్సీ వంటి తదుపరి పరీక్షలతో వ్యాధి ఉందో లేదో నిర్ధారిస్తారు. ఒకవేళ షుగర్, బీపీ వంటి సమస్యలుంటే బాధితులకు ఉచితంగా మందులు అందిస్తారు. వారి వారి గ్రామాలకు సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వారిని అనుసంధానం చేసి అక్కడి నుంచి ప్రతి నెలా మెడిసిన్స్ తీసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. ఒకవేళ బాధితులు ఎవరైనా ఆస్పత్రికి రాలేని స్థితిలో ఉంటే వారి ఇళ్ల వద్దకే ఆరోగ్య సిబ్బంది మందులు సరఫరా చేసేలా చూస్తారు.

# దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

- స్వయం సమృద్ధి సాధించేలా కృషి
- బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**న్యూఢిల్లీ, ప్రజానావ :** బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. విదేశాలపై ఆధారపడే రోజులు పోయేలా చూస్తామని అన్నారు. మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. దిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం కిషన్‌రెడ్డి చెప్పారు. బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్ కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్ట్రీ, రైల్వే మినిస్ట్రీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందరం పని చేయాలన్నారు.

# ప్రతీకారా రాజకీయాలకు పరాకాష్ట

- 24 గంటల కరెంట్ ఇచ్చినందుకు కేసీఆర్‌కు నోటీసులా
- సీఎం రేవంత్‌కు దాసోజు బహిరంగ లేఖ



**హైదరాబాద్, ప్రజానావ :** పగ ప్రతీకార రాజకీయాల కుయుక్తులకు పరాకాష్టగా సీఎం రేవంత్ రెడ్డి పాలన మారిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. ఆయన పాలన చాలా అధ్వాన్నంగా ఉందని విమర్శించారు. విద్యుత్ లోటుతో సతమతమవుతున్న రాష్ట్రానికి మిగులు విద్యుత్తు అందించి వెలుగులు విరజిమ్మే తెలంగాణగా తీర్చిదిద్దినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు నిరంతర విద్యుత్తు సరఫరా చేసి, అభివృద్ధికి దారితీసినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని నిలదీశారు. ప్రతీకార రాజకీయాలను పక్కనబెట్టి, ప్రజాసంక్షేమం కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు. గత ప్రభుత్వంలో మాదిరిగా 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ప్రజలను డిమాండ్ చేస్తున్నారని దాసోజు శ్రవణ్ తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అభివృద్ధిని అడ్డుకునే మీ దుష్ప్రయత్నాలను విరమించాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో వెలుగులు విరజిమ్మిన రాష్ట్రం, కరెంట్ లోటుతో సతమతమవుతున్న ప్రస్తుత పరిస్థితిని మీ ప్రతీకార రాజకీయాలతో మరింత కష్టతరం చేయడం సరికాదని హితవు పలికారు. హామీల అమలు చేతకాని గుంపు మేస్త్రీగా డివెర్షన్ పాలిటిక్స్ చేస్తూ సంజాయిషీల ప్రతీకార రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. రుణ మాఫీ, రైతు భరోసా, ఉద్యోగాలు, 4 వేల పెన్షన్, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, మహిళకు 2500 రూపాయలు లాంటి పథకాలు అమలు చేయడం చేతగాక.. కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ కుయుక్తులను పక్కనబెట్టి రాష్ట్రాభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఆలోచనలు, కృషిని కేంద్రీకరించాలని సూచించారు. మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షలను, వారి అభివృద్ధిని అణగదొక్కే ప్రయత్నాలను విరమించాలని హితవు పలికారు.



# కేసీఆర్‌పై ఈడీ కేసు నమోదు

- గొర్రెల కుంభకోణంలో విచారణ
- ఎంపీ రఘునందన్ సంచలన వ్యాఖ్యలు

**మెదక్, ప్రజానావ :** మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేసు నమోదు చేశారని అన్నారు. ఇప్పుడే ఆ కేసు నమోదైందని అన్నారు. అనంతరం కేసీఆర్ ను విచారణ చేసేందుకు ఈడీ అధికారులు కూడా వచ్చినట్లు చెప్పారు. గొర్రెల కొనుగోలు వ్యవహారంలో ఈడీ ఈ కేసు నమోదు చేసిందని వ్యాఖ్యలు చేశారు. మెదక్ పట్టణ కేంద్రంలో జరిగిన దిల్ సే ములాఖాత్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం హవెలి ఘన్పూర్ మండలం ముత్తాయిపల్లి శివాలయంలో కూచానపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రఘునందన్ రావు పూజలు చేశారు. తర్వాత మెదక్ పట్టణంలో పంచముఖి హనుమాన్ ఆలయంలో మొక్కు తీర్చుకున్నారు.

# టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ప్రజానావ :** టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు గురువారం విడుదల అయ్యాయి. మధ్యాహ్నం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, ఓయూ ఇంచార్జి వీసీ దాన కిశోర్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలలను వెబ్‌సైట్ లింక్÷–లో అందుబాటులో ఉంచారు. లాసెట్, పీజీఎల్‌సెట్‌కు కలిపి 20,268 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 29,258 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాసెట్ ఫలితాల్లో 72.66 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన టీఎస్ లాసెట్ పరీక్షలను నిర్వహించారు. ఉదయం 9 నుంచి 10.30 వరకు మొదటి సెషన్ జరిగింది. ఇక మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు రెండో సెషన్, సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు మూడో సెషన్ పరీక్షను నిర్వహించారు.

# ప్రహరీ కూలి ముగ్గురు కూలీల దుర్మరణం

**మంచిర్యాల, ప్రజానావ :** మంచిర్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ప్రహరీ గోడ కూలీ ముగ్గురు కూలీలు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఓ ఇంటి నిర్మాణం కోసం పునాది తవ్వుతుండగా ఒక్కసారిగా కంపౌండ్ వాల్ కూలీపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. రెండు మృతదేహాలను వెలికి తీయగా మరో మృతదేహాన్ని వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నారు. మృతులు కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఘనంగా ఎంపిపి రాథోడ్ సజన్ జన్మదిన వేడుకలు

**ప్రజానావ, నేరడిగొండ :** నేరడిగొండ మండల ఎంపిపి రాథోడ్ సజన్ జన్మదిన వేడుకలను గురువారం ఎంపిడివో కార్యాలయ ఆవరణలో కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. అదే విధంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో మండల నాయకులు, ఆయనకు కానుక అంద జేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజ్ వీర్, ఎంపివో లక్ష్మణ్, ఎఇ షేక్ ఫిరోజ్, సుపరిడెంట్ చక్రపాణి, పంచాయతీ కార్యదర్శులు, రాఘవ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజానావ, నేరడిగొండ :** మండలంలో అధికారులు మిషన్ భగీరథ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. మండలంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను గురువారం మండలంలోని సావర్గం గ్రామన్ని సందర్శించి సర్వే తీరును పరిశీలించారు. నీటి సరఫరా పట్ల లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి కుళాయి కనెక్షన్లను నమోదు చేయాలని కోరారు. సర్వేను వేగవంతం చేసి తొందరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, శ్రీదేవి, సిబ్బంది ఉన్నారు.




## బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**తాండూర్ సిఐ కుమారస్వామి**

**ప్రజానావ, తాండూర్ :** తాండూర్ మండలం లో బక్రీద్ పర్వదినమును ముస్లిం మైనారిటీ ప్రజలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని తాండూర్ సిఐ కుమారస్వామి కోరారు. గురువారం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ మీటింగ్లో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులను, ప్రకటన లను ఎవరు కూడా గ్రూప్ లలో సర్కులేట్ చేయరాదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి వ్యక్తులైనా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలు ఎవరి పండుగలను వారు శాంతియుతంగా నిర్వహించుకోవాలని సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై సిహెచ్ కిరణ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15 ,16న వాలీబాల్ క్రీడా పోటీలు

**ప్రజానావ, తాండూర్ :** రామగుండం కమిష నర్ ఆదేశాలను అనుసరించి, కమ్యూనిటీ పోలీసులో భాగంగా తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఈనెల 15, 16వ తేదీలలో వాలీబాల్ క్రీడా పోటీలు మాదారం పోలీస్ స్టేషన్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందని తాండూర్ సీఐ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో తాండూర్, భీమిని మరియు కన్నెపల్లి మండలాలకు చెందిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ను విజయవంతం చేయాలని తాండూర్ సీఐ కోరారు. వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనే టీములు స్థానిక పోలీస్ స్టేషన్ లో తాండూర్ ఎస్సై సెల్ 8712656575. భీమిని ఎస్సై సెల్ 8712656578, కన్నెపల్లి ఎస్సై సెల్ 8712656577, మాదారం ఎస్సై సెల్ 8712656576. ఆయా ఎస్సై లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని తాండూర్ సిఐ కోరారు.

### ఎంపీ నగేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

**ప్రజానావ, నేరడిగొండ :** అదిలాబాద్ ఎంపీగా ఎన్నికైన గొడం నగేష్ ,ను తన నివాసంలో నేరడిగొండ మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్ ఆద్వర్యంలో గురువారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కార్యకర్త లు తన గెలుపు కోసం చాలా కష్టపడ్డారని వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందనిన్నారు. మండలం నుండి బీజేపీకి మెజారిటీ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# నిషేధం.. తూతూమంత్రం

**పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకం**

**ప్రజానావ, నేరడిగొండ :** పర్యావరణాన్ని కాలుష్యమ యంగా మారుస్తూ.. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న వాటిలో ప్లాస్టిక్ భూతం ఒకటి. అవసరానికి వినియోగించి నేలపై పడేస్తుండడంతో వ్యర్థాలు భూమిలో కలిసిపోయి వినాశనాన్ని సృష్టిస్తున్నాయి. వాతావరణ మార్పులను తారుమారు చేయడమే కాకుండా నేల సారం తగ్గుదలకు ఆజ్యం పోస్తున్నాయి. భూగర్భ జలవనరులను దెబ్బతీస్తున్నాయి.

**ఇలాగే కొనసాగితే..**

వినాశనం ఇలాగే కొన సాగించడం కష్టతరం కానుంది. ఈ నేపథ్యంలో భూమిని రక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల చర్యలు చేపడుతున్నాయి. ఇటీవల ప్రధాని మోదీ మహాబలిపురం బీచ్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి దేశ ప్రజలు వాటి వాడకాన్ని నిరోధించాలని పిలుపునిచ్చినా.. అధికారుల నిర్లక్ష్యంతో లక్ష్యం చేరడం లేదు. మండల వ్యాప్తంగా మొత్తం 32 పంచాయతీలకు





గాను దుకాణదారులకు నోటీసులిచ్చినా ఫలితం దక్కలేదు. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్, మాంసం విక్రయ దుకాణాలు, కిరాణా కొట్లు, హెూటళ్లలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడుతున్నారు. గతంలో గ్రామ అధికారులు దుకాణదారులకు నోటీసులు ఇచ్చిన ఎవ్వరూ పట్టించుకోవడంలేదు.

**చెప్పారు.. మరిచారు..**

ఎలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలు వాడినా చర్యలుంటాయని గతంలో మండలంలో కొందరు అధికారులు హడావుడి చేశారు. తరవాత పట్టించుకునే నాథులే లేరని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో 30 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, ప్రారంభంలో హడావుడి చేసిన ప్రజాప్రతినిధులు, అధికా రులు ఆ తరవాత మిన్నకుండిపోయారు. కొన్ని గ్రామాల్లో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామ శివార్లలో నిల్వ చేశారు. గాలులు, వర్షాలకు చెల్లాచెదరవుతోంది. కొన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగానే సేకరిస్తున్నారు. వ్యర్థాలు తగ్గించే దిశగా సామాన్య ప్రజలకు అవగాహన కల్పించ డంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆరోపణలున్నాయి.

**ప్రజాప్రతినిధులు, గ్రామాధికారులకు సూచిస్తున్నాం**

గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల వాడకాన్ని తగ్గిస్తేనే మేలని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామాధికారులకు తెలుపుతున్నాం. కొన్ని గ్రామాల్లో స్పందన వస్తోంది. చాలా గ్రామాల్లో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరముంది రాబోయే రోజుల్లో తప్పకుండా ప్లాస్టిన్ నిషేధం దృష్టి సారిస్తం.

**– రాజ్‌వీర్, ఎంపీడీవో, నేరడిగొండ**

## కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిక



**ప్రజానావ, కాగజ్ నగర్ టౌన్ :** పట్టణం సర్ సిల్క్ లోని ఎమ్మెల్యే నివాసంలో రాంనగర్ గ్రామానికి చెంది న కాంగ్రెస్ పార్టీ నాయకులు మొనితోష్ మండల్, ఆశీమ్ మండల్, అశోక్ మండల్, సుకుదేవ్ మండల్, భూపతి సర్కార్, దూకే సర్కార్, శిబ్ సర్కార్, రాహుల్ , గోపాల్ మండల్ లు భాజాపా నాయకులు గోవింద్ మండల్ మరియు అశుతోష్ మండల్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రాణహిత ప్రాజెక్టు కాలువల పరిశీలన



**ప్రజానావ, దహెగాం :** దహెగాం మండలంలోని కమ్మర్పల్లి శివారు నుండి వెళుతున్న ప్రాణహిత ప్రాజెక్టు ప్రధాన కాలువను పరిశీలించిన హైదరాబాద్ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు. నిన్న ప్రాణహిత ప్రాజెక్టు సైట్ ను తుమ్మిడి హెట్టి వద్ద సందర్శించారు గురువారం రోజున దహెగాం మండలంలోని ప్రధాన కాలువలను సందర్శించారు . ఈ సందర్భంగా రిటైర్డ్ ఈఈ వెంకటరమణ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ ఆనకట్ట కూలిపోవటంతో ప్రత్యామ్నాయంగా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై బ్యారేజ్ నిర్మించడమే శరణ్యమని తెలిపారు. వెంటనే ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా కాలువలను పరిశీలించిన బృందంతో సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మారినప్పుడల్లా ప్రాజెక్టు సైట్లను మార్చి తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఉత్తర తెలంగాణకు తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా ఉన్న తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని, ఎల్లంపల్లి వరకు గ్రావిటీ ద్వారా నీటిని తరలించాలన్నారు. ఎల్లంపల్లి నుంచి దిగువన నిర్మించిన రిజర్వాయర్లన్నీ నింపుకోవచ్చని దక్షిణ తెలంగాణ వరకు నీటిని తరలించుకోవచ్చని తెలిపారు. త్వరలోనే రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇస్తామని ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ ఎస్ఈ భీమయ్య, పుల్లారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ రిటైర్డ్ రఘుమా రెడ్డి, వెంకటయ్య, రిటైర్డ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రెడ్డి, రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజినీర్ పాత వెంకట రమణ, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**ప్రజానావ, ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ పట్టణంలోని కుర్షిద్ నగర్ ప్రాంతంలో మమత జిన్నింగ్ మిల్ వద్ద రోడ్డు ప్రక్కన గాయాలతో ఒక మహిళ మృతదేహం లభించిందని ఆదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. మహిళ దాదాపు 30 సం" వయసు, ఆనవాళ్లు శరీరం ఎరుపు రంగుతో ఉండి గులాబీ రంగు చీర, జాకెట్ ధరించి ఉందని తెలిపారు. మహిళను ఎక్కడో గాయపరిచి, చంపి సంఘటన స్థలంలో పడేసినట్లు తెలిపారు. మహిళ ముఖంపై, ఒంటిపై గాయాలు ఉండడంతో ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు, దర్యాప్తు జరుగుతున్నట్లు తెలియజేశారు. ఈ విషయంపై సంబంధికులు, ప్రజలు ఎవరైనా సంప్రదించాలంటే, సమాచారం తెలియజేయాలంటే ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి 8712659914, ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ అశోక్ 8712659920 కు సంప్రదించాలన్నారు. మహిళ మృతదేహం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఉందన్నారు.




## గుట్కా నిల్వలపై పోలీసుల ఉక్కుపాదం

**ముగ్గురు నిందితులపై కేసు నమోదు**

**ప్రజానావ, ఆదిలాబాద్ :** నిషేధిత గుట్కా, పొగాకు మత్తు పదార్థాల అక్రమ నిలువలపై పోలీసులు దాడులు నిర్వహించి పది కంపెనీలకు చెందిన రూ. 3.15 లక్షల విలువైన పొగాకు నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. అదిలాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ లో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని పొగాకు మత్తు పదార్థాలను ప్రజలకు విక్రయిస్తూ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడులు జరిపి భారీ ఎత్తున పొగాకు సంచులను స్వాధీనపరచు కున్నారు. అర్ధరాత్రి జరిపిన దాడుల్లో పొగాకు నిల్వల కేసులో రిక్షా కాలనీకి చెందిన షేక్ అప్సర్ ను అరెస్టు చేశామని, మరో ఇద్దరు నిందితులు అక్రమ్, మన్సూర్ (బుక్తాపూర్) పరారీలో ఉన్నట్టు డీఎస్పీ జీవన్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు డబ్బు మీద అత్యాశ పరిస్థితుల ప్రభావం ద్వారా, నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయించి తొందరగా డబ్బు సంపాదన కోసం, ఇట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడని అన్నారు. ఎవరైనా సరే నిషేధిత పొగాకు ఉత్పత్తులను విరయించిన, సరఫరా చేసిన అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ దాడిలో రూరల్ సీఐ ఫణిధర్, ఎస్సై విష్ణువర్ధన్, ఉన్నారు



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక గురువారం శేరిలింగంపల్లి జడ్పీ కార్యాలయంలో మండల పరిధిలోని చెరువులు, నాలలు, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చేపట్టాల్సిన చర్యలపై మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. – రంగారెడ్డి, ప్రజానావ



ప్రైమరీ హెల్త్ కేర్ సర్వీసెస్‌లో రూ.45వేల వేతనంతో ఉద్యోగం పొందిన సిరిసిల్ల టౌన్ కి చెందిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని మౌనికకు నియామక పత్రం అందజేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ – సిరిసిల్ల, ప్రజానావ

# మెగా జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

## హాజరైన 8వేల మంది నిరుద్యోగులు, విద్యార్థులు



**సిరిసిల్ల, ప్రజానావ :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. సుమారు 8 వేల మంది నిరుద్యోగులు, విద్యార్థులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యలు పాల్గొన్నారు. నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60 కంపెనీలు 1000 ఉద్యోగ అవకాశాలతో జాబ్ మేళా నిర్వహించడం పట్ల విప్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగించుకోవాలని సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని పేర్కొన్నారు. వారం రోజుల పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది నిరుద్యోగులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, విజయవంతం చేశారని కొనియాడారు. శాంతి భద్రతలు కాకుండా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం పోలీస్ వారు చేయడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఇటీవల గ్రూప్–1 పరీక్ష నిర్వహించామని, త్వరలో మెగా డీఎస్సీ చేపట్టనున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ అందించి స్థానికంగా, ఇతర దేశాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంతున్నామని పేర్కొన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభమవుతుందని, అలాగే యువత ఖాళీగా ఉండకుండా ప్రతిభతో అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఎంపికైన 1764 మంది అభ్యర్థులకు ఎస్పీ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.



# గవర్నర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందకోనున్న ఎస్పీ

**సిరిసిల్ల, ప్రజానావ:** గతేడాది పోలీసు అమ–రవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జిల్లా నలుమూలల నుంచి 676 మంది స్వచ్ఛందం గా రక్తదానం చేశారు. జిల్లా చరిత్రలో ఒకేసారి ఇంతమంది రక్తదానం చేయడం ఇదే తొలిసారి. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్పీ అఖిల్ మహాజన్‌ను రక్తదాతల ను ప్రోత్సహించిన ప్రేరణ కర్తగా గుర్తించిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు ఈ నెల 14 (శుక్రవారం) గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని రాజ్‌భవన్ లో అందజేయనున్నట్లు సిరిసిల్ల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గుడ్ల రవి, రాష్ట్ర సభ్యుడు వేణు కుమార్ పేర్కొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతు పనుల పరిశీలన

## క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి



**కోనరావుపేట, ప్రజానావ:** అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మతు పనులను కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. కోనరావుపేట మండలం కొలనూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మతు పనులను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. స్కూల్ లో విద్యార్థుల సంఖ్య ఎంత? బడి బాటలో కొత్తగా ఎన్ని ప్రవేశాలు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోనరావుపేట లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నల్లాలు, ఇతర పనులను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. అక్కడి నుంచి ధర్మారం రాంనగర్ లోని స్కూల్‌లో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు.

### మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఆరా

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే కొనసాగుతుండగా, ధర్మారంలో సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి? ఇప్పటిదాకా ఎన్ని పూర్తి అయ్యాయో తెలుసుకున్నారు. ఆ వివరాలు ఎలా నమోదు చేస్తున్నారో పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాపై కలెక్టర్ స్థానిక మహిళలతో మాట్లాడి, రోజు ఎన్ని గంటలు నీళ్లు వస్తున్నాయో వివరాలు సేకరించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేశ్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ తదితరులు ఉన్నారు.

# ఒకే భూమిని ఇద్దరికి విక్రయం

- సరిహద్దులు చూపకుండా మోసం
- నిందితుడిపై కేసు, 14రోజుల రిమాండ్

**వేములవాడ, ప్రజానావ :** ఒకే భూమిని ఇద్దరు వ్యక్తులకు అమ్మడమే కాకుండా వారికి సరిహద్దులు చూపకుండా మోసానికి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల అంబేద్కర్ నగర్ కు చెందిన సిరిగిరి రమేశ్ అనే వ్యక్తి 20ఏళ్ల క్రితం తిప్పాపూర్ శివారులోని సర్వే నెం. 138, 139, 141, 142లో గల 200 గజాల భూమిని శభాష్‌పల్లికి చెందిన లెంకల రాజుకు రూ.4లక్షలు తీసుకొని విక్రయించాడు. రాజుకు భూమిని రిజిస్ట్రేషన్ చేసినా సరిహద్దులు చూపకుండా ఇబ్బందులకు గురిచేశాడు. అక్కడితో ఆగకుండా ఇదే భూమిని లెంకల రాజు నుంచి సందవేణి ఎల్లవ్వ అనే మహిళకు 2021 నవంబర్‌లో గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించాడు. అప్పుడు భూమికి తక్కువ డబ్బులు తీసుకున్నానని చెప్పిన రమేశ్ ఎల్లవ్వ వద్ద నుంచి మరో రూ.లక్ష తీసుకున్నాడు. ఈ మహిళకు సైతం సరైన హద్దులు చూపించకుండా మోసం చేయగా, సందవేణి ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. గురువారం సిరిగిరి రమేశ్‌ను అరెస్టు చేసి 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.



# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సీసీఎస్ సీఐ

## కేసు నమోదు చేసిన ఏసీబీ

**హైదరాబాద్, ప్రజానావ:** ఓ కేసు పరిష్కారం విషయంలో, కేసు నమోదైన వ్యక్తి నుంచి రూ. 3 లక్షలు లంచం తీసుకుంటూ, సీసీఎస్ సీఐ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బోయిన్‌పల్లికి చెందిన శ్రీ మణి రంగస్వామిపై సీసీఎస్‌లో ఓ కేసు నమోదు అయింది. శ్రీ మణి రంగస్వామి కేసును విచారిస్తున్న డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ ఎకనామిక్ అఫెన్స్ వింగ్ టీం 7లో పని చేస్తున్న సీఐ చామాకురి సుధాకర్, కేసును అతనికి అనుకూలంగా క్లోస్ చేసేందుకు 15 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. తొలి విడతగా 5 లక్షలు అతని నుంచి తీసుకున్నాడు. రెండో విడతగా మూడు లక్షలు సీఐకు సీసీఎస్ ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్లేస్‌లో అతని కారులో పెడుతున్న సమయంలో, ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. అతని వద్ద నుంచి మూడు లక్షలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలకు అధిక ప్రాధాన్యం

## ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



**ఖైరతాబాద్, ప్రజానావ:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలు, నాణ్యమైన విద్య బోధనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని, నిమ్స్ హాస్పిటల్ నుంచి విద్యార్థులు రావడానికి భయపడుతున్నారని, దారి సరిగ్గా లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోయిందని పాఠశాల ప్రిన్సిపల్, పూర్వ విద్యార్థులు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం ఎమ్మెల్యే స్వయంగా ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఇంజినీరింగ్ చీఫ్ గణపతి రెడ్డి, నిమ్స్ డైరెక్టర్ బీరప్పను పాఠశాలకు పిలిపించి తక్షణమే సమస్యను పరీక్షరించాల్సిందిగా ఆదేశించారు. దీనిపై వారు స్పందించి ఎర్రమంజిల్ మహిళా మండలి వద్ద నుంచి పాఠశాలకు 10 ఫీట్ల రోడ్డు ఇవ్వడానికి అధికారులు అంగీకరించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ మోర్ ఎదురుగా నూతన పాఠశాలకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని, స్కూల్ భవనాన్ని అత్యాధునిక వసతులతో కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా నిర్మించి విద్యార్థులను నూతన భవనంలోకి షిఫ్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొ.కోదండరామ్, ఖైరతాబాద్ కార్పొరేటర్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పీ.విజయారెడ్డి తదితరులున్నారు.

# మిగులు విద్యుత్ అందించిన కేసీఆర్‌కు నోటీసులిస్తారా?

## సీఎం రేవంత్‌కు దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ

**ఖైరతాబాద్, ప్రజానావ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ గురువారం బహిరంగ లేఖ రాశారు. పగ, ప్రతీకార రాజకీయాల కుయుక్తులకు పరాకాష్టగా మీ పరిపాలన చాలా అధ్వాన్నంగా మారిందని విమర్శించారు. విద్యుత్ లోటుతో సతమతమవుతున్న రాష్ట్రానికి మిగులు విద్యుత్తు అందించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులిస్తారా అని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు నిరంతర విద్యుత్ సరఫరా చేసి, అభివృద్ధికి దారితీసినందుకు సంజాయిషీ నోటీసులా అని నిలదీశారు. తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు నోటీసులా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రతీకార రాజకీయాలను పక్కనపెట్టి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్రభంగా దాసోజు శ్రవణ్ లేఖలో కోరారు.

# షాపూర్‌నగర్ పాదాచారుల వంతెన ప్రారంభించాలి



**షాపూర్, ప్రజానావ:** షాపూర్ నగర్ పాదచారుల వంతెనను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు కేశవ యాదవ్, పులి బలరాం మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదని, దీంతో పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా సోషల్ మీడియా ఆధ్వర్యంలో రెండు సర్కిల్ కార్యాలయాల్లో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, కుత్బుల్లాపూర్ ఐటీ అండ్ ఎస్ఎం అసెంబ్లీ కన్వీనర్ సాయి జైవంత్, జాయింట్ కన్వీనర్ చంద్రశేఖర్, నిజాంపేట కన్వీనర్ సురేశ్, కో–కన్వీనర్ నాగరాజు, గుట్ట కన్వీనర్ రాము, చింతల్ కన్వీనర్ ప్రశాంత్, జూలా సందీప్ పాల్గొన్నారు.

# మంత్రాల నెపంతో మహిళపై గొడ్డలితో దాడి

**జనగామ:** మంత్రాల నెపంతో ఓ మహిళపై గొడ్డలితో దాడి చేసిన ఘటన జనగామ జిల్లా నర్మెట్ట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నక్కల రవి, తండ్రి పోచయ్య కుటుంబ సభ్యులు కొద్ది రోజులుగా అనారోగ్య పాలవుతున్నారు. ఈ క్రమంలో స్థానికురాలైన సత్తమ్మ మంత్రాలు చేస్తుందని అనుమానంతో సత్తెమ్మపై రవి గొడ్డలితో దాడి చేశాడు. ప్రస్తుతం ఆమె వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్

## డ్రాగన్‌గా పేరును పరిశీలిస్తున్న టీమ్

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. దీనికి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. దేవర' పూర్తి కాగానే ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని టాక్. ఈలోగా మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల్ని ఎంపిక చేసే పనిలో పడింది చిత్రబృందం. కథానాయికగా రష్మిక ఖరారు అయినట్లు తెలుస్తోంది. ప్రతినాయుడి పాత్రకు బాలీవుడ్ నటులను తీసుకునే అవకాశం ఉంది. అందుకోసం సంప్రదింపులు కూడా మొదలయ్యాయి. ప్రస్తుతానికి సీనియర్ నటుడు బాబీ డియోల్‌తో దర్శక నిర్మాతలు మాట్లాడుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం బాబీ డియోల్ సౌత్ ఇండియన్ సినిమాపై ఫోకస్ పెట్టాడు. 'హరి హర వీరమల్లు' సినిమాలో ఔరంగజేబ్ పాత్ర పోషిస్తున్నాడు. ఇప్పుడు 'డ్రాగన్' కూడా ఒప్పుకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. పారితోషికం, డేట్లు అన్నీ సర్దుబాటు అయితే బాబీ డియోల్ ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చేసినట్టే. ఎన్టీఆర్ ప్రస్తుతం 'దేవర' షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. ఇటీవల గోవాలో ఓ కీలకమైన షెడ్యూల్‌ని పూర్తి చేసుకుని హైదరాబాద్ తిరిగొచ్చారు.

# దిశా పటానీ బర్త్‌డే..

## కొత్త పోస్టర్ విడుదల

ప్రభాస్ అభిమానులతో పాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'కల్కి 2898 . ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో దీపికా పదుకొనే, దిశా పటానీ హీరోయి-న్‌లుగా నటిస్తున్నారు. అయితే నేడు దిశా పటానీ పుట్టినరోజు ఈ సందర్భంగా మేకర్స్ బర్త్ డే విషెస్ తెలుపుతూ దిశా పటానీ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ చిత్రంలో దిశా రోక్సి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్విన్ దత్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు సినిమా రానుంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, పశుపతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.







# ఓ మంచి ఘోస్ట్‌గా వస్తున్న

# వెన్నెల కిషోర్

వెన్నెల కిషోర్, నందితా శ్వేత ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఓ మంచి ఘోస్ట్' . ఈ మధ్య హారర్, కామెడీ చిత్రాలను ప్రేక్షకులు ఎలా ఆదరిస్తున్నారో తెలిసిందే. థియేటర్లలోనే కాకుండా.. ఓటీటీలోనూ ఈ జానర్ సినిమాలు మంచి స్పందనను రాబట్టుకుంటున్నాయి. ఇప్పుడీ సినిమా కూడా అదే జానర్‌లో రాబోతోంది. కామెడీ స్పెషలిస్ట్ వెన్నెల కిషోర్, హారర్ స్పెషలిస్ట్ నందితా శ్వేత కలిసి నటిస్తోన్న ఈ సినిమా మొదటి నుంచి మంచి అంచనాలే ఉన్నాయి. ఈ సూపర్ కాంబినేషన్‌లో 'ఓ మంచి ఘోస్ట్' సినిమాను జూన్ 21న విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శంకర్ మార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ 'ఓ మంచి ఘోస్ట్' చిత్రంలో షకలక శంకర్, నవమి గాయక్, నవీన్ నేని, రజత్ రాఘవ్, హాస్యనటుడు రఘుబాబు తదితరులు ఇతర పాత్రలలో నటించారు. డా. అబినికా ఇనాబతుని నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపొందగా.. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందించారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్, లిరికల్ సాంగ్, టీజర్‌లు మంచి స్పందనను రాబట్టుకోవడంతో.. చిత్ర విజయంపై టీమ్ అంతా ఎంతో నమ్మకంగా ఉన్నారు.




# బార్డర్ మూవీ సీక్వెల్‌పై సన్నీ డియోల్ దృష్టి

బాలీవుడ్ నటుడు సన్నీదేవోల్ ప్రస్తుతం సీక్వెల్‌లపై దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. గతేడాది గదర్ 2తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ నటుడు ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ సినిమాకు సీక్వెల్ ప్రకటించాడు. అగ్రనటులు సన్నీదేవోల్, జాకీష్రాఫ్, సునీల్‌శెట్టి, అక్షయ్‌ఖన్నా ప్రధాన పాత్రల్లో వచ్చిన సినిమా బోర్డర్ .. భారత్ పాకిస్థాన్ 1971 యుద్ధ నేపథ్యంలో 1997లో విడుదలైన ఈ చిత్రం ఇండియన్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. జేపీ దత్తా దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి అను మాలిక్, ఆదేశ్ శ్రీవాస్తవ సంగీతం అందించగా.. కేవలం రూ.10 కోట్లతో తెరకెక్కిన ఈ చిత్రం రూ. 65 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా విడుదలై నేటికి 27 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మూవీ సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. దీనితో పాటు స్పెషల్ గ్లింప్స్‌ను కూడా విడుదల చేశారు. 27 ఏళ్ల క్రితం ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు మళ్లీ తిరిగి వస్తోంది. బోర్డర్ 2 సినిమాకు అనురాగ్‌సింగ్ దర్శకత్వం వహించనుండగా.. భూషణ్‌కుమార్, కృష్ణన్‌కుమార్, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఆయుష్మాన్ ఖురానా ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం.

అడివి శేష్ హీరోగా రూపుదిద్దుకుంటోన్న మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' సినిమా హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా షూటింగ్‌లోకి హీరోయిన్‌గా నటిస్తున్న శృతిహాసన్ జాయిన్ అయింది. ఈ ఇంపా÷-టర్టెంట్, మ్యాసీవ్ యాక్షన్ షెడ్యూల్‌లో లీడ్ కాస్ట్‌పై కీలకమైన సన్నివేశాలను, యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరించబోతున్నట్లుగా మేకర్స్ తెలిపారు. టీమ్‌తో జాయిన్ అయిన సందర్భంగా శృతి హాసన్, శేష్‌తో సెల్ఫీని షేర్ చేశారు. 'డకాయిట్' ఇద్దరు మాజీ ప్రేమికుల కథ, వారు తమ లైఫ్‌ని మార్చడానికి వరుస దోపిడీలకు ఏకం కావాలి. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్‌లకు డివోపీగా పనిచేసిన షానీల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా

# డెకాయిట్ మూవీలో జాయిన్ అయిన శృతి

పరిచయం అవుతున్నారు. శేష్, శృతి జంటగా నటిస్తున్న తొలి చిత్రమిది. ఈ ప్రాజెక్ట్‌ను సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ సినిమాను ప్రజెంట్ చేస్తోంది. హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరణ జరుపుకుంటోన్న ఈ చిత్రానికి అడివి శేష్, షానీల్ డియో కథ, స్క్రీన్‌ప్లే కూడా అందించారు. ఈ చిత్రం 2022లో ప్రశంసలు పొందిన 'మేజర్' తర్వాత శేష్ సెకెండ్ స్ట్రయిట్ హిందీ మూవీ కావడం విశేషం. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.



# కాశ్మీర్‌లో ఉగ్రదాడులపై కేంద్రం సీరియస్

### భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ సమీక్ష
### ఉగ్రమూకలను ఏరేయాలని ఆదేశం



**న్యూఢిల్లీ, జూన్ 13:** జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. అక్కడి భద్రతపై సమిక్ష జరిపారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు అవసరమైన సామర్థ్యాన్ని మరింతగా పెంచుకోవాలని అధికారులకు సూచించారు. గత నాలుగు రోజులుగా జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులు జరుగుతున్నాయి. భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు ముష్కరులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పాకిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులే ఈ దాడులకు తెగబడుతున్నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొందరి ఊహా చిత్రాలనూ విడుదల చేశారు. ఈ క్రమంలోనే మోదీ అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ భేటీలో అజిత్ దోవల్ మోదీ అక్కడి స్థితిగతులూ పూర్తి స్థాయిలో వివరించారు. సాయుధ బలగాలు ఈ దాడులను ఎదుర్కొనేందుకు ఎలాంటి చర్యలు చేపడుతుందో కూడా తెలిపారు. ఈ మేరకు మోదీ కొన్ని సూచనలు చేశారు. అవసరమైనతే భారీ మొత్తంలో సాయుధ బలగాలను మొహరించి ఉగ్రవాదుల్ని ఏరి వేయాలని ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీనిపైనే మోదీ అమిత్ షాతో కూడా మాట్లాడారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ ప్రధాని మోదీ మాట్లాడారు. స్థానిక అధికార యంత్రాంగం ఉగ్రదాడులను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు చేపడుతోందో అడిగి తెలుసుకున్నారు. దొడ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఓ సైనికుడు గాయపడ్డాడు. దొడ జిల్లాలో ఇలా దాడి జరగడం రెండోసారి. నాలుగు రోజుల్లో నాలుగు సార్లు జమ్ముకశ్మీర్‌లో కాల్పుల మోత మోగింది. జూన్ 9వ తేదీన రేసీ జిల్లాలో ఓ బస్సుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనలో 9 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తరవాత భద్రతా బలగాలు ఉగ్రవేట మొదలు పెట్టాయి. కథువా జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్ జరిగింది. దొడలో ఎత్తైన పర్వతాల్లో నలుగురు ఉగ్రవాదులు నక్కి ఉన్నారు. అక్కడి వరకూ వెళ్లి వాళ్లను మట్టుబెట్టడం సవాల్‌గా మారుతోంది. చత్తర్‌గల్లా వద్ద వాళ్ల కోసం గాలిస్తుండగా ఉన్నట్టుండి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు ఉగ్రవాదులు. ఈ ఘటనలో రాష్ట్రీయ రైఫిల్స్‌కి చెందిన ఐదుగురు సైనికులతో పాటు ఓ సీనియర్ పోలీస్ అధికారి గాయపడ్డారు.

# భార్యకు భరణం విషయంలో ధిక్కరణ

### నటుడు పృథ్వీరాజ్‌కు అరెస్ట్ వారెంట్



**విజయవాడ, ప్రజానావ:** కమెడియన్ నటుడు పృథ్వీరాజ్‌కు విజయవాడ ఫ్యామి లీ కోర్టు షాకు ఇచ్చింది. 30 ఇయర్స్ ఇండస్ట్రీ ఫేమ్ నటుడు పృథ్వీరాజ్, తన భార్య శ్రీలక్ష్మికి ప్రతి నెలా భరణం చెల్లించాలని విజయవాడ ఫామిలీ కోర్టు గతంలో ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాలను పృథ్వీరాజ్ పక్కన పెట్టడమే కాకుండా, కోర్టుకు హాజరు కానందున, పృథ్వీరాజ్ అరెస్టుకు కోర్ట్ వారెంట్ జారీ చేసినట్టుగా తెలిసింది. ఇది నాన్ బెయిలబుల్ వారెంట్ అని కూడా తెలిసింది. విజయవాడకి చెందిన శ్రీలక్ష్మి నటుడు పృథ్వీరాజుని 1984లో వివాహం చేసుకుంది. వీరిద్దరికీ ఒక కుమారుడు, కుమార్తె వున్నారు. వీరి మధ్య మనస్పర్థలు రావటంతో పృథ్వీరాజ్ భార్యతో కాకుండా విడిగా వున్నాడు. శ్రీలక్ష్మి తన ఇద్దరి పిల్లలను తీసుకొని పుట్టింట్లో వున్నారు. 2017లో శ్రీలక్ష్మి కోర్టుకు వెళ్లి, న్యాయపరంగా తనకి తన భర్త పృథ్వీరాజ్ నెలకి రూ. 8 లక్షల రూపాయలు భరణం చెల్లించాలని కోర్టువారిని కోరింది. అందుకు కోర్టు కూడా అంగీకరించింది, అలాగే శ్రీలక్ష్మి న్యాయపోరాటానికి అయ్యే ఖర్చులు కూడా పృథ్వీరాజ్ భరించాలని కోర్టు తీర్పు కూడా ఇచ్చింది. పృథ్వీరాజ్ సినిమాల్లోకి వెళ్ళాక తనని బాగా వేధించేవాడని, అందుకని తాను 2016 ఏప్రిల్ నెలలో తన పుట్టింటికి వచ్చేశానని అప్పట్లో శ్రీలక్ష్మి కోర్టుకు చెప్పారు. అలాగే తన భర్త సినిమాల ద్వారా, టీవిలో నటించడం ద్వారా నెలకి సుమారు రూ. 30 లక్షల వరకు సంపాదిస్తున్నాడని, అతని నుంచి తనకి భరణం ఇప్పించాలని 2017, జనవరిలో కోర్టులో కేసు చేసింది శ్రీలక్ష్మి. కోర్టు వాదనలు వినిన తరువాత పృథ్వీరాజ్ కి రూ. 8 లక్షలు ప్రతి నెలా 10వ తేదీలోగా ఆమెకి భరణం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పుడు పృథ్వీరాజ్ ఈ భరణం చెల్లించడం లేదని, అదీ కాకుండా కోర్టుకు కూడా హాజరు కానందున అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ కోర్ట్ జారీ చేసినట్టుగా తెలుస్తోంది.

# నామినేటెడ్ పదవులపై ఆశ

### త్వరలోనే భర్తీ అంటూ వార్తలతో పైరవీలు

**హైదరాబాద్, ప్రజానావ:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియడంతో నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. వరుసగా ఎన్నికల్లో శ్రమించిన నాయకులు, కార్యకర్తలు ఈ పదవుల కోసం కొన్నాళ్లుగా వేచిచూస్తున్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, ఆలయాల కమిటీ ఛైర్మన్ల పదవుల కోసం ముందస్తుగా నేతల వద్ద పైరవీలు వేసేస్తున్నారు. పదవుల కోసం ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ చక్కర్లు కొడుతు, హామీలు తీసుకుంటున్నారు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల ఆశలు పెరిగి పోయాయి. లోక్ సభ ఎన్నికలు ముగియడం తో త్వరలోనే భారీ సంఖ్యలో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తారన్న ఊహాగానాలతో నాయకులు, కార్యకర్తలో జోష్ పెరిగింది. జిల్లాలో అసెంబ్లీ, ఎమ్మెల్సీ బై పోల్, ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నేతలు స్థానిక సంస్థల్లో పోటీ చేయడంతో పాటు నామినేట డ్ పదవుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఛైర్మన్లు, జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ, దేవాలయాల ఛైర్మన్లు పోస్టులపై హస్తం పార్టీ నేతలు కన్నేశారు. ఇప్పటికే లోక్ సభ ఎన్నికల ముందు రాష్ట్రస్థాయిలో పలువురు సీనియర్ నేతలకు పదవులు వరించాయి. దీంతో ఈ దఫా తమకు అవకాశం దక్కుతుందని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రస్థాయితో పాటు జిల్లా స్థాయిలోని నామినేటెడ్ పదవుల కోసం నేతల్లో విపరీతమైన డిమాండ్ నెలకొంది. పార్టీ ప్రభుత్వంలోకి తీసుకువచ్చేందుకు ఎన్నికల్లో కీలక భూమిక పోషించిన నాయకులు ఈ నామినేటెడ్ పోస్టులపై గురిపెట్టారు. కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతుండగా.. మిగిలిన వారు నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. పదేళ్లపాటు ప్రతిపక్షానికి పరిమితం కావడంతో ఏదో ఒక రూపంలో ఇప్పుడు కచ్చితంగా అవకాశం పొందాల్సిందేనని భావిస్తున్నారు.

# తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన

- తిరుమలను ఐదేళ్లలో భ్రష్టు పట్టించారు
- ఏపీని నంబర్‌వన్‌గా తీర్చి దిద్దుతా
- తెలుగు రాష్ట్రాలకు పెద్దన్నగా ఉంటా
- ఇరు రాష్ట్రాల అభివృద్ధికి సహకరిస్తా
- సంపదను సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యం
- శ్రీవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్న సీఎం చంద్రబాబు



**తిరుమల, ప్రజానావ:** టిటిడి నుంచే పాలనా ప్రక్షాళన చేస్తా మని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శ్రీవారి సమక్షంలో చెబుతున్నా.. నేను 5కోట్ల ప్రజల మనిషిని. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ 5 ఏళ్ళు ఎంతో ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఇకపై పరదాలు, నియంత్రణ వుండ దు. నేటి నుంచి ప్రజా పాలన ప్రారంభం అయ్యింది. గత 5ఏళ్లలో జరిగిన నష్టం అపారం. రాష్ట్రం 30 సంవత్సరా లు వెనక్కి వెళ్ళింది. 2047 నాటి భారత్ ప్రపంచంలోనే మొదటి రెండు స్థానాల్లోకి వస్తుంది. 2047 విజన్‌తో ముందుకు వెళ్తానిని ప్రకటించారు. ఏపీ దేశంలోనే నెంబర్ 1న రాష్ట్రంగా ఉండాలి. తెలంగాణ అభివృద్ధి చెం దాలి. తెలుగు రాష్ట్రాలకు పెద్దగా రెంటికీ మంచి జరిగేలా చూస్తానని అన్నారు. గురువారం ఉదయం చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకు న్నారు. శ్రీ వెంకటేశుని దర్శనం అనంతరం మీడియా తో మాట్లాడిన ఆయన.. శ్రీవారి ఆశీస్సుల కారణంగానే తమ కూటమి విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారని.. 93 శాతం స్ట్రైక్ రేట్ గతంలో ఎప్పుడూ రాలేదన్నారు. తన ప్రమాణ స్వీకారోత్స వానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు.. కేంద్ర మంత్రు లు, పలువురు ప్రముఖులు హాజరయ్యారన్నారు. తాను ఏ కార్యం చెయ్యాలన్నా ముందుగా తన కుల దైవమైన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతానని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 2003లో స్వామి వారికి వస్త్రాలు సమర్పిం చేందుకు వచ్చే సమయంలో నాపై క్లైమోర్ మైన్‌లతో దాడి చేశారు. ఆ దాడిని చూస్తే ఎవరు బ్రతకరు. కానీ శ్రీవారి ఆశీస్సులతో బయటపడ్డాను. దేవాన్ష్ పుట్టినరోజు నాడు శ్రీవారి అన్నదానానికి ప్రతి ఏటా విరాళం ఇస్తున్నాం. నేను ప్రతి రోజు గంటల తరబడి పూజలను చెయ్యను. ఒక్క నిమిషం మాత్రమే ధ్యానం చేస్తాను. శ్రీవారిని ఒక్కటే కోరుకుంటా. రాష్ట్ర ప్రజలు బాగుండాలి. దేశం అభివృద్ధి చెందాలి. సంపదను సృష్టించి పేద ప్రజలకు పంచే అవకాశం ఇవ్వాలని కోరుకుంటానని అన్నారు. హైదరాబాద్‌ని 1.0 విజన్‌తో అభివృద్ధి చేశాను. అప్పుడు చేసిన అభివృద్ధిని చూసి ప్రపంచంలోని దేశాధినేతలు హైదరాబాద్‌కి వచ్చారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. నేను జైలులో ఉన్నప్పుడు నన్ను ఆదుకున్నది కుటుంబ వ్యవస్థనే. తిరువళ్ళ శనివారాల్లో ఉపవాసం వుండి స్వామి వారికీ పూజలు చేస్తాం. స్వామి వారి దర్శనానికి వచ్చే వాళ్ళు మళ్ళీ మళ్ళీ వచ్చి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. మన రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించే విధంగా ముందుకు వెళ్తాం.' అని చంద్రబాబు చెప్పారు. పేదరికంలేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తా. ఆర్థిక అసమానతలు లేని విదంగా చర్యలు చేపడుతాం. టీటీడీతోనే ప్రక్షాళన ప్రారంభం అవ్వాలి. నా పర్యటనలోనూ పరదాలు కడుతున్నారు. టీటీడీలో పెద్ద ఎత్తున్న అవకతవకలు జరిగాయి. జనాలనూ నా దగ్గరకు రానివ్వకుండా కర్ఫ్యూ వాతావరణం సృష్టించారు. నా కుటుంబానికి నేను ఏమి ఇవ్వాల్సిన అవసరం లేదు. 30 ఏళ్ల క్రితమే వాళ్ళకి వ్యాపారం పెట్టించా. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలని పిలుపునిచ్చా.. నా పిలుపు మేరకు ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. దురదృష్టం వల్ల అమరావతి, పోలవరం పడకేసింది. ఈ రెండింటిని అభివృద్ధి చెయ్యాలి. తిరుమల ఒక పవిత్రమైన దివ్య క్షేత్రం. తిరుమలని అపవిత్రం చెయ్యడం భావ్యం కాదు. వైకుంఠం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం మంచి అనుభూతిని ఇస్తుంది. తిరుమలని ప్రక్షాళన చేస్తా. దేశం గర్వపడేలా ప్రక్షాళన జరుగుతుందన్నారు. తిరుమలని దరిద్రపు ప్రాంతంగా తయారు చేశారు. గత ఐదేళ్లలో తిరుమలలో వీరు చెయ్యని అరాచకం లేదు. తిరుమల కొండపై అపచారం చేసిన వాళ్ళు ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారు. మంచిని ప్రోత్సహిస్తా.. రౌడీయిజాన్ని అణచి వేస్తా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో తిరుమలలో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ఔషధ మొక్కలను పెంచి అభివృద్ధి చేశామని అన్నారు. తిరుమలకు వస్తే ఆరోగ్యం పెరగాలి అన్నదే తన సంకల్పం అన్నారు.

# విమానయాన రంగాన్ని ఆధునీకరిస్తాం

- పేదలకు అందుబాటులోకి విమాన సర్వీసులు తెస్తాం
- కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్ నాయుడు
- నమ్మకంతో బాధ్యత అప్పగించిన మోడీ,చంద్రబాబులకు కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ, జూన్ 13:** కింజారపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని తన కార్యాలయంలో మధ్యాహ్నం 1:10 గంటల సమయంలో కేంద్ర పౌర విమానా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. దేశంలో అత్యంత పిన్న వయసులో కేంద్ర కేబినెట్ మంత్రి పదవి రామ్మోహన్ చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. శ్రీకాకుళం ప్రజలకు ఎల్లప్పుడూ రుణ పడి ఉంటానన్నారు. సీఎం చంద్రబాబు తనకు కేంద్ర మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. తనపై నమ్మకంతో ప్రధాని నరేంద్ర మోదీ.. పౌర విమానయాన శాఖ అప్పగించారన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్ని శాఖలను మోదీ కోరారని మంత్రి చెప్పుకొచ్చారు. 'కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టడం చాలా ఆనందంగా ఉంది. భగవంతుడు, మా నాన్న ఎర్రన్న నాయుడు ఆశీస్సులు నాకు ఉన్నాయి. బాధ్యత రావడానికి కారణమైన చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, శ్రీకాకుళం తెలుగు ప్రజలకు ధన్యవాదాలు. పౌర విమానయాన శాఖ కేటాయించిన మోదీకి కృతజ్ఞతలు. దేశంలో, ప్రపంచంలో అత్యధికంగా అభివృద్ధి సాధిస్తున్న రంగం విమానయాన రంగం. యువతకు బాధ్యత ఇస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని మోదీ నాకు ఈ బాధ్యత అప్పగించారు. నా శాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తాను. 100 రోజుల ప్రణాళిక తయారు చేస్తాం. 2047 నాటికి సివిల్ ఏవియేషన్‌లో ఏ కార్యక్రమాలు చేపట్టాలో ప్రణాళికలు రూపొందిస్తాం అని వివరించారు. అలాగే సామాన్య ప్రయాణికుల కోసం ఈస్ ఆఫ్ ఫ్లయింగ్‌పై దృష్టి పెడతాం. పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖను నిర్వహిస్తాం. భవిష్యత్తులో 100 శాతం పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని రామ్మోహన్ చెప్పారు. 'ఎయిర్ పోర్టుల నిర్మాణం వేగంవంతం చేస్తాం. సామాన్యులకు విమానయాన రంగాన్ని చేరువ చేస్తాం. విమానయాన రంగానికి పునాదులు వేసిన వ్యక్తి అశోక్ గజపతి రాజు. ఉడాన్ స్కిమ్ ద్వారా సామాన్యులకు విమాన ప్రయాణం చేరువైంది. జ్యోతిరాదిత్య సింధియా సూచనలు తీసుకున్నాను. డీజీ యాత్రను విమానాశ్రయా లకు విస్తరిస్తాం. సివిల్ ఏవియేషన్ ఆఫ్ ఇండియా బెస్ట్‌గా తీర్చిదిద్దుతాం అన్నారు. మోదీ, చంద్రబాబు విజనరీ లీడర్స్. వారిద్దరి లిడర్ షిప్‌లో పౌర విమానయాన శాఖను ముందుకు తీసుకు వెళతాను. భోగాపురం ఎయిర్ పోర్టును రికార్డు సమయంలో పూర్తి చేసి విమానాలు ల్యాండ్ చేస్తాం. విజయవాడ, తిరుపతికి కనెక్టివిటీ పెంచుతాం. రాజమండ్రి, కడప, కర్నూలు విమానాశ్రయాలు అభివృద్ధి చేస్తానని వివరించారు. ఏవియేషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంట్‌ను ఏపీ నుంచి ప్రారంభిస్తాను. ఏపీ, తెలంగాణ సహా రాష్ట్రాల వారిగా విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేస్తాం. విజయవాడ టెర్మినల్ నిర్మాణం పూర్తి చేస్తాం. విజయవాడ ఎయిర్ పోర్టు కనెక్టివిటీ పెంచుతాం' అని కేంద్ర మంత్రి రామ్మోహన్ వెల్లడించారు.



## బాధ్యతలు స్వీకరించిన
# మంత్రి పెమ్మసాని

**న్యూఢిల్లీ, జూన్ 13:** కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయమంత్రిగా గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తనకు కేటాయించిన శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. 'నాకు కేంద్ర సహాయ మంత్రి పదవి ఇచ్చినందుకు ప్రధాని మోదీ, చంద్రబాబులకు ధన్యవాదాలని పేర్కొన్నారు. పదవి నిర్వహణలో రాణిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు, మోదీతో పాటు బీజేపీ నాయకత్వానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మార్గదర్శకత్వం కోసం ఇద్దరు డైనమిక్ వ్యక్తులైన శివరాజ్ సింగ్ చౌహాన్, జ్యోతిరాదిత్య సింధియాలను అప్పగించారని కొనియారు. ఇందుకు దేవుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# ఐదేళ్ల అరాచకాలపై సైలెంట్

- అప్పడే దౌర్జన్యాలు అంటూ శవరాజకీయాలు
- వైకాపా తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ అనూరాధ

**అమరావతి, ప్రజానావ:** ఓటమిని అంగీకరించని వైకాపా నేతలు సాకులు వెతికే పనిలో శవరాజకీయాలు చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. అధికారం చేపట్టి రెండు రోజులు కాకముందే అప్పుడే అరాచకాలు అంటూ గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. ఐదేళ్లపాటు వైసీపీ నేతలు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, మారణకాండకు తగిన మూల్యం చెల్లించుకున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు చిత్తుచిత్తుగా ఎందుకు ఓడించారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవుపలికారు. అలా చేయకుండా ఓడిపోయిన మరుసటి రోజు నుంచే శవ రాజకీయాలు మొదలుపెట్టారంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు సరిగా లేవంటూ వైసీపీ నేతలు రాష్ట్రపతిని కలవటం సిగ్గుచేటని దుయ్యబట్టారు. వైసీపీ అంటేనే శవ రాజకీయాల పార్టీ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సీఎం పదవి కోసం తండ్రి శవం పక్కన పెట్టుకుని సంతకాలు సేకరించింది, 2019లో బాబాయి శవాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేసింది జగన్ రెడ్డి కాదా? అని ఆమె ప్రశ్నించారు. 'వైసీపీ ప్రభుత్వంలో పల్నాడులో తోట చంద్రయ్య గొంతు కోసి చంపారు. కంచర్ల జల్లయ్య యాదవ్‌ను హత్య చేశారు. దాచేపల్లిలో కాపు సామాజికవర్గానికి చెందిన పురంశెట్టి అంకుల్‌ని కిరాతకంగా హతమార్చారు. రేపల్లెలో బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలపెట్టారు. జడ్ ప్లస్ కేటగిరి ఉన్న చంద్రబాబు నాయుడు ఇంటిపై జోగి రమేశ్ దాడి చేశారు. మా పార్టీ కార్యాలయంపై దాడి చేసి సిబ్బందిని విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచారు. దళిత డ్రైవర్‌ని వైసీపీ ఎమ్మెల్సీ చంపి డోర్ డెలివరీ చేశారు. కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను వేధించి మరీ చంపారు. ఇసుక మాఫియాని ప్రశ్నించిన చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను దారుణంగా హత్య చేశారు. ఎన్నికల రోజు తాడిపత్రి, చంద్రగిరి, మాచర్లలో దాడులు చేశారు' అని ఆమె చెప్పుకొచ్చారు. దాడులు, హత్యలు అంటే ఇవనీ.. అలాంటిది రాష్ట్రంలో శాంతిభద్రతలు సరిగా లేవంటూ వైసీపీ నేతలు రాష్ట్రపతిని కలవటంపై ఆమె మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండ్రోజులే అయ్యిందని, తమ పార్టీ నేతలు దాడులు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తే 'ఖబడ్దార్' అంటూ హెచ్చరించారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా శవరాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్సీ అనురాధ హితబోధ చేశారు.



# విండీస్ హ్యాట్రిక్ విజయం

## సూపర్8 బెర్త్ ఖారారు

**ట్రినిడాడ్:** ఆతిథ్య వెస్టిండీస్ టీ20 ప్రపంచకప్‌లో వరుసగా మూడో విజయం నమోదు చేసింది. హ్యాట్రిక్ గెలుపుతో విండీస్ గ్రూప్‌సి నుంచి సూపర్8 బెర్త్‌ను సొంతం చేసుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కరీబియన్ టీమ్ 13 పరుగుల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. ఈ గెలుపుతో విండీస్ నాకౌట్‌కు అర్హత సాధించగా న్యూజిలాండ్ ఇంటిదారి పట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. తర్వాత లక్షఛేదనకు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 136 పరుగులు మాత్రమే చేసి పరాజయం చవిచూసింది. ఆతిథ్య జట్టు బౌలర్లు కచ్చితమైన లైన్ అండ్‌లెన్త్‌తో బౌలింగ్ చేస్తూ కివీస్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో సఫలమయ్యారు. ఓపెనర్ డెవోన్ కాన్వే ఐదు పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. మరో ఓపెనర్ ఫిన్ అలెన్ (26) పరుగులు చేశాడు. ఇక రచిన్ రవీంద్ర (10), కెప్టెన్ కేన్ విలియ మ్సన్ (1) విఫలమయ్యారు. ఈ రెండు వికెట్లను మోతి పడగొట్టాడు. ఇక జట్టును ఆదుకుంటాడని భావించిన డారిల్ మిఛెల్ (12) కూడా నిరాశ పరిచాడు. అతన్ని కూడా మోతి క్లీన్‌బౌల్డ్ చేశాడు. మరోవైపు గ్లెన్ ఫిలిప్స్ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఫిలిప్స్ 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 40 పరుగులు సాధించాడు. మిఛెల్ సాంట్నర్ 21 (నాటౌట్) కాస్త మెరుగ్గా రాణించినా ఫలితం లేకుండా పోయింది. టిమ్ సౌథి (0), ట్రెంట్ బౌల్ట్ (7) కూడా విఫలం కావడంతో కివీస్ స్కోరు 136 పరుగులకే పరిమితమైంది. ఆతిథ్య జట్టు బౌలరల్లో అల్జరీ జోసెఫ్ నాలుగు, గుడాకేష్ మోతి మూడు వికెట్లను పడగొట్టారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో కివీస్ బౌలర్లు సఫలమయ్యారు. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (9), చార్లెస్ (0) శుభారంభం అందించడంలో విఫలమయ్యారు. రోస్టన్ ఛేజ్ (0), కెప్టెన్ రొమన్ పొవెల్ (1), వికెట్ కీపర్ నికోలస్ పూరన్ (17) కూడా జట్టుకు అండగా నిలువలేక పోయారు. అయితే షెర్ఫానె రూథర్‌ఫోర్డ్ అద్భుత బ్యాటింగ్‌తో విండీస్‌ను ఆదుకున్నాడు. కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగిన రూథర్‌ఫోర్డ్ జట్టుకు మెరుగైన స్కోరును అందించాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన రూథర్‌ఫోర్డ్ 39 బంతుల్లో ఆరు సిక్సర్లు, రెండు ఫోర్లతో 68 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కివీస్ బౌలర్లలో బౌల్ట్ మూడు, సౌథి, ఫెర్గూసన్ చెరో రెండు వికెట్లను పడగొట్టారు.



# విరాట్‌పై విమర్శలు

## రెండు మ్యాచుల్లో డకౌట్ కావడంపై నెటిజన్ల ఫైర్

**న్యూయార్క్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో వరుస వైఫల్యాలు చవిచూస్తున్న విషయం తెలిసిందే. వరుసగా రెండు మ్యాచుల్లో కోహ్లి డకౌట్‌గా పెవిలియన్ చేరాడు. దీంతో అతనిపై సోషల్ మీడియా వేదికగా విమర్శల వర్షం కురుస్తోంది. విరాట్ కోహ్లిని ప్రపంచకప్‌నకు ఎంపిక చేయడమే పెద్ద పొరపాటని కొంత మంది నెటిజన్లు విమర్శలకు దిగారు. ఒకప్పటి ప్రదర్శనను దృష్టిలో పెట్టుకుని కోహ్లిని వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నమెంట్‌కు ఎంపిక చేయడాన్ని చాలా మంది తప్పుపడుతున్నారు. అతని స్థానంలో యువ ఆటగాళ్లకు ఛాన్స్ బాగుండేదని వారు సూచిస్తున్నారు. పాకిస్థాన్, యూఎస్‌ఎలతో జరిగిన మ్యాచ్‌లలో కోహ్లి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. గోల్డెన్ డకౌట్ కావడంతో కోహ్లిపై విమర్శలు వెల్లువెత్తాయి. ఫామ్ లేమీతో బాధపడుతున్న కోహ్లిని తుది జట్టుకు దూరంగా ఉంచాలని, అతని స్థానంలో మరో ఆటగాడికి ఛాన్స్ ఇవ్వాలనే డిమాండ్ ఊపందుకుంది. ఐపిఎల్ వంటి టోర్నమెంట్‌లో నిలకడైన బ్యాటింగ్‌ను కనబరిచిన కోహ్లి దేశం కోసం ఆడేటప్పుడూ విఫలం కావడం ఏంటనీ వారు ప్రశ్నిస్తున్నారు. అతనిలో చేవ తగ్గిందని, ఈ పరిస్థితుల్లో కోహ్లిని టి20 ఫార్మాట్‌కు దూరంగా ఉంచడమే మంచిదని కొంత మంది అభిప్రాయపడుతున్నారు. రానున్న మ్యాచుల్లో కోహ్లిని తప్పించి ఫామ్‌లో ఉన్న ఇతర బ్యాటర్లకు అవకాశం కల్పించాలని నెటిజన్లు సూచిస్తున్నారు.

### తక్కువ చేసి చూడొద్దు..

మరోవైపు విరాట్ కోహ్లిపై కొంత మంది పనిగట్టుకుని విమర్శలకు దిగడాన్ని భారత మాజీ క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తప్పుపట్టాడు. ఒకటి రెండు మ్యాచుల్లో విఫలమైనంత మాత్రాన కోహ్లిని స్థాయిని తగ్గించి మాట్లాడడం సరికాదన్నాడు. దేశం కోసం ఆడేటప్పుడు కోహ్లి సర్వం ఒడ్డుతాడని, అయితే ఆ ఆటగాడికైనా కెరీర్‌లో వైఫల్యాలు సహాజమే అనే విషయాన్ని గు ర్తుంచుకోవాలని సూచించాడు. సుదీర్ఘ కెరీర్‌లో కోహ్లి భారత్‌కు ఎన్నో చిరస్మర ణీయ విజయాలు సాధించి పెట్టాడని, అతని వంటి అంకిత భావంతో ఆడే క్రికెటర్ దేశంలో ఎవరూ లేరని గవాస్కర్ పేర్కొన్నాడు. రానున్న మ్యాచుల్లో కోహ్లి గాడిలో పడడం ఖాయమన్నాడు. కోహ్లిపై విమర్శలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని గవాస్కర్ నెటిజన్లను కోరాడు.



# సిన్నర్, ఇగాలకు అగ్రస్థానం

**పారిస్:** ప్రపంచ సింగిల్స్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఇగా స్వియాటెక్ (పోలండ్), జన్నిక్ సిన్నర్ (ఇటలీ) మహిళలు,పురుషుల విభాగంలో టాప్ ర్యాంక్‌లను సొంతం చేసుకున్నారు. మహిళల సింగిల్స్‌లో ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ ఇగా స్వియాటెక్ ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచింది. వరుసగా మూడో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ సాధించిన ఇగా తన టాప్ ర్యాంక్‌ను మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం ఇగా11695 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇగాకు దగ్గరలో ఎవరూ కనిపించడం లేదు. ఇక అమెరికా యువ సంచలనం కొకొ గాఫ్ రెండో ర్యాంక్‌లో నిలిచింది. 7988 పాయింట్లతో గాఫ్ రెండో ర్యాంక్‌కు ఎగబాకింది. ఇక ఫ్రెంచ్ ఓపెన్‌లో నిరాశ పరిచిన అరినా సబలెంక (బెలారస్) ఒక ర్యాంక్‌ను కోల్పోయి మూడో స్థానంలో నిలిచింది. రిబకిన (కజకిస్థాన్) నాలుగో, జెసిక పెగులా (అమెరికా) ఐదో, మర్కెటా వొంద్రుసొవా(చెక్) ఆరో ర్యాంక్‌లో నిలిచారు. ఇక ఫ్రెంచ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన జస్మయిన్ పొలిని (ఇటలీ) 8 ర్యాంక్‌లను మెరుగు పరుచుకుని 7వ స్థానంలో నిలిచింది. కాగా, పురుషుల విభాగంలో సిన్నర్ ఇటలీ 9,525 పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్, స్పెయిన్ యువ సంచలనం అల్కరాజ్ 8,580 పాయింట్లతో రెండో ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక సెర్బియా యోధుడు నొవాక్ జకోవిచ్ టాప్ ర్యాంక్‌ను కోల్పోయాడు. తాజా ర్యాంకింగ్స్‌లో అతను మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

# రోహిత్-కోహ్లి ఓపెనింగ్ జోడీని కొనసాగించాలి





టీ20 ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీ అనుకున్నంత స్థాయిలో ప్రదర్శన చూపించలేకపోతున్నారు. అయినప్పటికీ.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ఓపెనింగ్ జోడీని భారత్ కొనసాగించాలని లెజెండరీ వెస్టిండీస్ క్రికెటర్ బ్రియాన్ లారా అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌లలో సింగిల్ డిజిట్‌కే (1, 4, 0) పరిమితమయ్యాడు. మరోవైపు.. రోహిత్ ఐర్లాండ్ పై హాఫ్ సెంచరీతో రాణించాడు.. ఆ తర్వాతి రెండు మ్యాచ్‌లలో 13, 3 పరుగులకే ఔటయ్యాడు. అయితే.. వీరిద్దరూ తక్కువ స్కోర్లు చేసినప్పటికీ.. ఈ జోడీ మాత్రమే ఓపెనింగ్ చేయాలని లారా సూచించారు. "భారత్‌కు ఎడమ- కుడి ఓపెనింగ్ భాగస్వామ్యం చేయగలే అవకాశం ఉంది. అయితే.. ఈ మెగా టోర్నీలో ఇద్దరు గొప్ప ఆటగాళ్లతో ఓపెనింగ్ కు వెళ్లారు. వీరిద్దరు ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శన చూపించారు. అయితే.. ఇప్పుడు విరాట్ కోహ్లీ ఆ తర్వాత ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వస్తే.. జట్టులో ఆట తీరుపై ప్రభావం చూపవచ్చు" అని స్టార్ స్పోర్ట్స్‌లో లారా పేర్కొన్నారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు రాబోయే మ్యాచ్‌ల్లో పెద్ద స్కోరు చేయగలుగు తారని తెలిపారు. అమెరికాలో బ్యాటింగ్ పరిస్థి తులు బాగా లేవు. అందుకోసమని భారత్ ఇప్ప టి వరకూ ఆడిన 3 మ్యాచ్?ల్లో గెలిచింది కావున.. మార్పులు చేయదని అనుకుంటున్నట్లు తెలిపారు. టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ సూపర్-8కు చేరింది. మిగిలిన ఏకైక బెర్త్ కోసం అమెరికా, పాకిస్థాన్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రస్తుతం మూడు మ్యాచ్‌లు ఆడిన అమెరికా.. రెండు విజయాలు సాధించి నాలుగు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్ మూడు మ్యాచ్‌లలో ఒకటి నెగ్గి.. రెండు పాయింట్ల తో మూడో స్థానంలో ఉంది. కెనడా, ఐర్లాండ్ జట్ల నెట్‌రన్‌రేట్ మైనస్‌లో ఉండడంతో రేసులో లేవు. మరోవైపు.. రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా కెనడాతో శనివారం ( జూన్ 15) సెంట్రల్ బ్రోవార్డ్ రీజినల్ పార్క్ స్టేడియం టర్ఫ్ గ్రౌండ్, లాడర్‌హిల్, ఫ్లోరిడాలో తలపడనుంది.

# సూపర్ -8 రేసులో బంగ్లా

**•అర్ధ సెంచరీతో ఆదుకున్న షకిబ్ •ఛేదనలో విఫలమైన నెదర్లాండ్స్**



**కింగ్స్‌టౌన్ (సెయింట్ విన్సెంట్):** సూపర్-8 దశకు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ సమిష్టి ప్రదర్శనతో రాణించింది. గురువారం కింగ్స్‌టౌన్ వేదికగా నెదర్లాండ్స్‌పై ఆ జట్టు 25 పరుగుల తేడాతో గెలిచింది. సీనియర్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ (46 బంతుల్లో 64 నాటౌట్, 9 ఫోర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడటంతో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. స్వల్ప లక్ష్య ఛేదనలో నెదర్లాండ్స్ బ్యాటర్లు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ఓటమి వైపున నిలిచారు. 20 ఓవర్లలో ఆ జట్టు 134/8 కే పరిమితమైంది. సిబ్రండ్ ఎంగెల్‌బ్రెచ్ట్ (22 బంతుల్లో 33, 3 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. షకిబ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.

### ఆదుకున్న షకిబ్:

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ఒడిదొడుకుల మధ్యే సాగింది. రెండో ఓవర్లోనే ఓపెనర్ శాంటో (1) వికెట్ కోల్పోయిన ఆ జట్టు.. 4వ ఓవర్లో ప్రమాదకర లిటన్ దాస్ (1) ఔట్ కావడంతో కష్టాల్లో చిక్కుకుంది. కానీ తాంజీద్ హసన్ (35)తో కలిసి సీనియర్ ఆల్‌రౌండర్ షకిబ్ బంగ్లాను ఆదుకున్నాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 48 రన్స్ జోడించారు. తాంజీద్ స్థానంలో వచ్చిన తౌవిద్ హృదయ్ (9) విఫలమయ్యాడు. 38 బంతుల్లో అర్ధ సెంచరీతో పూర్తిచేసిన షకిబ్.. ఆఖర్లో మహ్మదుల్లా (25), జేకర్ అలీ (14 నాటౌట్) అండతో బంగ్లాకు పోరాడగలిగే స్కోరును అందించాడు.

### తడబడ్డ నెదర్లాండ్స్:

భారీ ఛేదనేమీ కాకపోయినా నెదర్లాండ్స్ ఇన్నింగ్స్ సైతం నెమ్మదిగానే సాగింది. 2 ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో 18 పరుగులు చేసిన లెవిట్‌ను 5వ ఓవర్లో టస్కిన్ అహ్మద్ పెవిలియన్‌కు పంపాడు. 3 ఫోర్లు కొట్టి జోరుమీదున్న మ్యాక్స్ ఓడౌడ్ (12).. తాంజిమ్ షకిబ్ 6వ ఓవర్లో అతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చాడు. ధాటిగా ఆడిన విక్రమ్‌జిత్ (26) కూడా మహ్మదుల్లా 9వ ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. రిషద్ హొసెన్ 15వ ఓవర్లో.. క్రీజులో కుదురుకున్న సిబ్రండ్‌తో పాటు బస్ డి లిడెను ఔట్ చేసి డచ్ జట్టుకు డబుల్ షాకులిచ్చాడు. ఆఖరి 4 ఓవర్లలో నెదర్లాండ్స్ విజయానికి 44 పరుగులు అవసరం కాగా.. ఆ జట్టు లోయర్ ఆర్డర్ కూడా చేతులెత్తేయడంతో గెలిచే మ్యాచ్‌ను చేజార్చుకుంది.

# అలరిస్తున్న స్క్వాష్ పోటీలు

**హైదరాబాద్ స్పోర్ట్స్ :** తెలంగాణ ఓపెన్ స్క్వాష్ రాకెట్ పోటీలు అభిమానులను కనువిందు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని గోల్కొండ గోల్ఫ్ క్లబ్ వేదికగా ఈ పోటీలు జరుగుతున్నాయి. మహిళలు, పురుషుల విభాగంలో జరుగుతున్న ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పోటీపడుతు న్నారు. గురువారం జరిగిన మహిళల విభాగం పోటీల్లో మహేక్ గుప్తా, దీపిక (తమిళనాడు) తదితరులు విజయం సాధించారు. పురుషుల విభాగంలో వేదాంత్ పటేల్, తనూజ్, ఆర్యన్‌లు జయకేతనం ఎగుర వేశారు.



Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116